WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
సోమవారం, 24 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 82
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఈసి విఫలమైన సంస్థ..

ఎలక్షన్ కమిషన్‌పై ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారు

రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ వ్యాఖ్యలు

ఎన్నికల సంఘాన్ని ఓ పనికిరాని, విఫలమైన సంస్థగా రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ అభివర్ణించారు. ఈసీ తన రాజ్యాంగ పరమైన బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. అందువల్లే ఎక్కువ మంది ప్రజల నమ్మకాన్ని ఎన్నికల సంఘం కోల్పోయిందని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కపిల్ ఎన్నికల

మిగతా 2 లో..



## ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తేలికపాటి వర్షాలు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తేలికపాటి వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ తెలిపింది. ద్రోణి కారణంగా మరికొద్ది రోజులు ఈ రకమైన పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది. మంగళవారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో చెదురుమదురుగా ఉరుములు, పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉ ఒదని హెచ్చరించింది. ఇటు తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి,

మిగతా 2 లో..

# నిగ్గు తేల్చాల్సిందే

### జడ్జి ఇంట్లో కాలిన నోట్ల కట్టలు

### బయటకు వచ్చిన కీలక నివేదిక

### విచారణ కోసం త్రిసభ్య సంఘం ఏర్పాటు



దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు దొరికాయన్న ఆరోపణలపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డికే ఉపాధ్యాయ సమర్పించిన నివేదికను సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. అందులో సగం కాలిన నోట్ల కట్టల గురించి అధికారిక ప్రస్తావన ఉంది. జస్టిస్ యశ్వంత్ వర్మ వివరణతో పాటు ఫొటోలు, వీడియోలు కూడా ఉన్నాయి. మరోవైపు ఈ వ్యవహారంపై విచారణ జరపాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు.

మిగతా 3 లో..

## ఉప్పల్‌లో బ్లాక్ టిక్కెట్ల దందా!

నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ టిక్కెట్ల దందా కొనసాగుతూనే ఉంది. ఐపీఎల్ 2025లో భాగంగా ఈ రోజు(ఆదివారం, మార్చి 23) ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ చూసేందుకు క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే బ్లాక్ టిక్కెట్ల దందా షురూ చేశారు కొంతమంది కేటుగాళ్లు. ఉప్పల్‌లో ఐపీఎల్ మ్యాచ్ టికెట్లను బ్లాక్ లో విక్రయిస్తున్న నలుగురిని ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 15 మ్యాచ్ టికెట్లను స్వాధీనం చేసుకుని ఉప్పల్ పోలీసులకు అప్పగించినట్లు మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఉప్పల్ పోలీసులు తెలిపారు.

## డీలిమిటేషన్‌పై కాంగ్రెస్సే చట్టాలు చేసింది

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దుష్ప్రచారం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు
- విధివిధానాలపై ఇంకా చర్చనే లేదని వ్యాఖ్య



డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు దుష్ప్రచారం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌పై ఇప్పటివరకు చట్టాలు చేసింది కాంగ్రెస్సేనని స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు ఏదో జరిగిపోతోందని దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ), మాజీ మంత్రి కేటీఆర్ కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. లేని అంశాన్ని భూతద్దంలో చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై రేవంత్‌రెడ్డి, కేటీఆర్ కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. నిన్నటి చెన్నై సదస్సులో ప్రాంతీయ పార్టీల స్వప్రయోజనాలే కనిపించాయని కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధికారం కోసం తహతహలాడుతోందని.. దేశంలో లేని సమస్యను సృష్టించి బీజేపీ, కేంద్రానికి వ్యతిరేకంగా సమావేశం నిర్వహిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ల పాత బంధం బయటపడిందని ఆయన అన్నారు. డీలిమిటేషన్ విధివిధానాలపై

మిగతా 3 లో..



# సీఎం కుర్చీలో దొంగ కూర్చున్నాడు

### కేటీఆర్, కెసిఆర్ మీద ప్రజల్లో ద్వేషం నిపారు

### బీఆర్ఎస్ మళ్లీ గెలవడం చారిత్రక అవసరం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ముఖ్యమంత్రి కుర్చీలో ఓ దొంగ కూర్చున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఓటమిలో ప్రజల తప్పేం లేదన్న కేటీఆర్, కెసిఆర్ మీద ద్వేషం నింపి జనాల మనసు మార్చారన్నారు. కరీంనగర్ లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్, తెలంగాణ ప్రజల బాగు కోసం బీఆర్ఎస్ మళ్లీ గెలవడం చారిత్రక అవసరం అన్నారు. ఏప్రిల్ 27న జరిగే వరంగల్ సభకు లక్షలాదిగా తరలివచ్చి బిఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్న సన్నాసుల నోళ్లు మూతలు పడేలా చేయాలని కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ చాలా బలంగా ఉంది. కేసిఆర్ కి కరీంనగర్ సెంటిమెంట్. ఇక్కడి నుంచి ఏ కార్యక్రమం మొదలుపెట్టినా సూపర్ హిట్ అవుతుందని నమ్ముతారు. బిఆర్ఎస్ పార్టీ పెట్టిన తర్వాత మొట్టమొదటి బహిరంగ సభ సింహగర్జన మే 17 2001 నాడు ఇదే కరీంనగర్లో ఎస్ఆర్ఆర్ మైదానంలో కేసీఆర్ గారు పెట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడుంది తెలంగాణ అని అప్పటి పిసిసి అధ్యక్షుడు పిచ్చి ప్రేలాపనలు చేస్తే దానికి స్పందించి కేసీఆర్ రాజీనామా చేస్తే.. 2 లక్షల ఓట్లతో గెలిపించి కరీంనగర్ దమ్ము చూపించింది. అన్యాయం, వివక్ష, అక్రమాలను కరీంనగర్ గడ్డ సహించదు. ఎదురిస్తూనే ఉ ఒటుంది. అధికార పక్షానికి ముచ్చెమటలు పట్టిస్తూ.. ప్రతిపక్షం అంటే ఎలా ఉండాలో 15 నెలల నుంచి బిఆర్ఎస్ చూపిస్తోంది. తెలంగాణ ఉద్యమం నుంచి వెనకడుగు వేస్తే రాళ్లతో కొట్టి చంపాలని చెప్పిన నాయకుడు కేసీఆర్. భూమికి జానెడు లేని వాళ్ళు కూడా ఇవాళ కెసిఆర్ చిత్తశుద్ధిని శంకిస్తున్నారు. కాలం బాలేనప్పుడు వానపాములు కూడా నాగుపాముల లెక్క బుసకొడతాయి. గ్రామ సింహాలు కూడా నిజమైన సినిమాల లెక్క గర్జిస్తాయి చూడాలి తప్పదు. బిజెపి కాంగ్రెస్ లు దొందు దొందే.. రెండు పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు శత్రువులే. 15 లక్షలు జన్ ధన్ ఖాతాల్లో వేస్తామని మోడీ మాట ఇచ్చి మోసం చేసిండు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 11 సంవత్సరాల లో

మిగతా 2 లో..

# సీకెంట్ ఫైల్స్ వేయడంలో తీవ్ర లోపం

### ఎల్ అండ్ టీ పై చర్యలకు ప్రభుత్వం సిద్ధం!

### మేడిగడ్డ బ్యారేజీపై ప్రభుత్వానికి నివేదిక



మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ నిర్లక్ష్యమే కారణమని నివేదిక తేల్చింది. ఈ మేరకు 257 పేజీలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి విజిలెన్స్ సమర్పించినట్లు సమాచారం. ఈ నివేదికలో పేర్కొన్న అంశాలంటూ కొన్ని విషయాలు బయటకు వస్తున్నాయి.. బ్యారేజీ నిర్మాణంలో కీలకమైన సీకెంట్ ఫైల్స్ వేయడంలో తీవ్ర లోపం జరిగిందని పేర్కొంది. ప్రైమరీ ఫైల్స్ వేసిన ఒకట్రెండు రోజుల్లో ఆర్‌సీసీ సీకెంట్ ఫైల్స్ వేయాల్సి ఉండగా.. నెల నుంచి నెలన్నర తర్వాత వేశారు. సీకెంట్ ఫైల్స్ ఎలా వేయాలన్నదానిపై నిర్మాణ సంస్థ

మిగతా 2 లో..

# లిక్కర్ దొంగలు అంతా కలిశారు

### లిమిటేషన్ పేరుతో డ్రామాలు

### రూ.1000 కోట్ల లిక్కర్ స్కాంలో స్టాలిన్ ప్రభుత్వం

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. "స్టాలిన్ ప్రభుత్వం రూ.1000 కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది.

మిగతా 2 లో..



# సంపాదకీయం

## పబ్బం గడుపుకునే రాజకీయాలు!

రాజకీయ సంస్కరణలు లేకుండా భారత్మనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథిమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందలకోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సభ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్ముల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. రాజకీయ నేతల అవినీతిపై తక్షణం లోక్‌పాల్ ఏర్పాటు అత్యావశ్యకం. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది.

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో చర్యలేవి?

### స్పీకర్‌కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంటూ గతంలోనూ నోటీసులు ఇచ్చింది. ఇందుకు సుప్రీంకోర్టు గడువు కూడా విధించింది. 2023లో జరిగిన



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ప్రజలు కారు గుర్తుపై గెలిపించాక పార్టీ మారడం వారి నమ్మకాన్ని వమ్ము చేయడమేనని బీఆర్ఎస్ విమర్శించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్ ను ఆదేశించాలని కోరింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22లోగా స్పందించాలని ఆదేశిస్తూ విచారణను 25వ తేదీకి వాయిదా వేసింది. అయితే, గడువు ముగిసినా తెలంగాణ స్పీకర్ స్పందించకపోవడంతో సుప్రీంకోర్టు తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసింది.

# సీఎం కుర్చీలో దొంగ కూర్చున్నాడు

మొదటిపేజీ తరువాయి..

మోడీ చేసిందేమీ లేదు. 1998 కాకినాడ తీర్మానం లో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అన్న బిజెపి అధికారంలోకి వచ్చి తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణకు మొదటి నుంచి ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్. తెలంగాణలో ఏ ఊరికి పోయినా రైతు కళ్ళల్లో కన్నీళ్లే కనిపిస్తున్నాయి. కెసిఆర్ ఉన్నప్పుడే మంచిగా ఉండే కాంగ్రెస్ వచ్చినంక బతుకు ఆగమైందంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయి. రైతుబంధు పడక అన్నదాత ఆగం అవుతున్నాడు.రుణమాఫీ కాక రైతులు బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. రైతులకు కెసిఆర్ గుర్తుకొస్తున్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే రైతుబంధుకు రామ్ రామ్ అవుతుందని కేసీఆర్ ముందే హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పోలీస్ రాజ్యం, అణిచివేతల రాజ్యం. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి తప్పకుండా వస్తుంది. బిఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఏ ఒక్కరిని వదిలిపెట్టే సమస్య లేదు. రిటైర్ అయి వేరే దేశానికి పోయినా తిరిగి రప్పించి అన్ని లెక్కలు సెటిల్ చేస్తాం. ఊరుకునే ప్రసక్తే లేదు. ఇదివరకు ఒక లెక్క.. ఇప్పటినుంచి ఒక లెక్క. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా కెసిఆర్ ని తలుచుకుంటున్నారు. 73% జీతం పెంచి మమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నాడు కేసీఆర్ అని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తుచేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వాన్ని నమ్మి ఐదు డిఏలు కోల్పోయామని బాధపడుతున్నరు. కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మి మోసపోయాం, 15 నెలల్లో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని బాధపడుతున్నారు. తిరిగి ఎన్నికలు వస్తే సత్తా చూపించి గులాబీ జెండా మళ్లీ ఎగురవేయాలన్న కసి మీద రాష్ట్రమంతా ఉంది. ఏప్రిల్ 27 వరంగల్ సభకు లక్షలాదిగా తరలి రావాలి. బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని మాట్లాడుతున్న సన్నాసుల నోళ్లు మూతలు పడేలా బహిరంగ సభను బంపర్ హిట్ చేద్దాం. భారత ప్రభుత్వం చెప్పినట్టు కుటుంబ నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు డీలిమిటేషన్ తో తీవ్ర అన్యాయం జరగబోతుంది. జనాభా తగ్గిన దగ్గర ఎంపీ సీట్లు తగ్గిస్తామని మోడీ అంటున్నాడు. ఉత్తరప్రదేశ్, బీహార్ , మధ్యప్రదేశ్, రాజస్థాన్ లో జనాభా ఎక్కువగా ఉంది అక్కడ ఎంపీ సీట్లు పెంచుతామని మోడీ మన మెడ మీద డీలిమిటేషన్ కత్తి పెట్టిండు. తెలంగాణకు మోదీ ఏం చేసిండో చెప్పమంటే బండి సంజయ్ ఏం చెప్పలేదు. ఒక బడి తేలేదు. ఒక గుడి కట్టలేదు. గుడికట్టినా%ొ%బడి కట్టినా..కరీంనగర్ కు మెడికల్ కాలేజ్ తెచ్చినా.. కరీంనగర్ ను స్మార్ట్ సిటీ గా డెవలప్ చేసిన అది బీఆర్ఎస్ ఘనతే.. కాళేశ్వరం నీళ్లు తెచ్చి చివరి గ్రామాలకు కూడా సాగునీళ్ళు ఇచ్చినం..మానేరు నదిని ఒక సజీవ జలదృశ్యంగా మార్చినం. రివర్స్ పంపింగ్ తో కోరుట్ల, జగిత్యాల,చొప్పదండి నియోజకవర్గాలకు నీళ్లు ఇచ్చినం. ఎస్సారెస్పీ వరద కాలువను పూర్తిస్థాయి రిజర్వాయర్ గా మార్చిన ఘనత కేసీఆర్ ది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సస్యశ్యామలం చేసినం. జగిత్యాల, పెద్దపల్లి , రాజన్న సిరిసిల్ల ను జిల్లాగా చేసినం. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ , ఒక నర్సింగ్ కాలేజ్ పెట్టినం. 280 ఉన్న గురుకుల పాఠశాలను 1022 కు పెంచినం. ఒక్కో గురుకుల విద్యార్థి మీద సంవత్సరానికి 1,20,000 ఖర్చు చేసిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్. తెలంగాణ జనాల ఖాతాలో వేయకుండా ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖాతాల్లో టైం కు రేవంత్ రెడ్డి డబ్బులు వేస్తున్నాడు. అర చేతిలో వైకుంఠం చూసి తప్పుడు వ్యక్తులను ఎన్నుకుంటే ఐదేళ్లు శిక్ష అనుభవించాల్సి వస్తుంది. మోసపోతే గోస పడతామని కెసిఆర్ చెప్పిన మాటను జనాల్లోకి తీసుకపోవడంలో ఫెయిల్ అయినం. 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో నంబర్వన్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్రోక్ చెబుతుంది. దుర్మార్గుల చేతుల్లో ఆగమవుతున్న తెలంగాణను కాపాడాలంటే ఒక్క కేసీఆర్ గారి వల్లనే సాధ్యం. పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ గారికి అధికారం మీద మోజులేదు.బిఆర్ఎస్ గెలవడం చారిత్రక అవసరం. తెలంగాణ ప్రజల బాగు కోసం కచ్చితంగా బిఆర్ఎస్ మళ్లీ గెలవాలి. ఏప్రిల్ 27 తర్వాత మెంబర్షిప్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఆ తర్వాత కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు.

# లిక్కర్ దొంగలు అంతా కలిశారు

మొదటిపేజీ తరువాయి..

వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "చెన్నైలో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు. దేశ జీడీపీలో దక్షిణాది వాటా 36 శాతం ఉన్నందున పార్లమెంట్ లో కూడా దక్షిణాదికి 36 శాతందాకా వాటా ఇవ్వాలని అడుగుతున్నరు. ఇదేం విచిత్రం? దేశ జీడీపీకి పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి సంబంధమేంది? అట్లనుకుంటే తెలంగాణ జీడీపీలో వెనుకబడ్డ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు వంటి జిల్లాల ప్రాతినిధ్యం చాలా తక్కువ. అంత మాత్రాన అసెంబ్లీలో వాటికి ప్రాతినిధ్యం ఉండకూడదా ? ఇదెక్కడికి దిక్కుమాలిన ప్రతిపాదన? దక్షిణాది పేరుతో రాజకీయాలు చేస్తూ డీలిమిటేషన్ ను అడ్డుకునే కుట్రలు చేయడమేంది?" అని ఫైర్ అయ్యారు. కరీంనగర్ లోని శుభం గార్డెన్ లో ఆదివారం మధ్యాహ్నం తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. టీచర్ల దమ్మేందో, తపస్ అనే ఉపాధ్యాయ సంఘం తలుచుకుంటే ఏమైతదో మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చూపించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులారా... మీరంతా ఏ సంఘంవైపు చూడకండి. జాతీయవాద భావజాలం, టీచర్ల కోసం కొట్లాడే ఏకైక సంఘం తపస్. ఆ సంఘంలోనే చేరాలని కోరుతున్నా. మీకోసం కొట్లాడేది, దెబ్బలు తినేది, జైలుకు కూడా పోయేందుకు వెనుకాడని నాయకులు తపస్ మాత్రమే. అందుకే తపస్ బలపర్చిన అభ్యర్థి మల్క కొమరయ్యకు టిక్కెట్ ఇప్పించి సునాయాసంగా గెలిపించింది. తపస్ ను రాష్ట్రంలో నెంబర్ వన్ సంఘంగా మార్చి తీరుతాం. తెలంగాణ సాధనలో టీచర్ల, ఉద్యోగుల పాత్ర మరువలేం. 42 రోజుల సకల జనుల సమ్మె చేసి తెగించి కొట్లాడి రాష్ట్రం సాధించుకున్నరు. కానీ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ అప్పుల పాలైంది. కేసీఆర్ కుటుంబ పాలనతో సర్వ నాశనమైంది. బీదర్ లో ఒక ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రిస్తారు. అది బీఆర్ఎస్ నేతది. ఆ ప్రింటింగ్ ప్రెస్ ను మూసివేసేందుకు రాష్ట్ర పోలీసులు వెళితే... బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఫోన్ చేసి అక్కడికి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేశారు. గత



ఎన్నికల్లో పంచిన నోట్లన్నీ దొంగ నోట్లే. కాంగ్రెస్ కు అధికారం అప్పగిస్తే ఏం ఒరిగింది? కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల్లో మునిగిపోయిందని చెప్పారు రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను తీర్చడంతోపాటు 6 గ్యారంటీలను కూడా అమలు చేసి తీరుతామని ప్రకటించారు. కానీ ఏమైంది? 15 నెలలుగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దారుణంగా వంచిస్తూనే ఉన్నడు. విద్యాశాఖకు అసలు మంత్రి కూడా లేదు. ఆయనే ఆ శాఖ మంత్రిగా ఉన్నా టీచర్లకు ఒరిగిందేమీ లేదు. కేంద్రం ప్రతి 6 నెలలకు ఒకసారి డీఏ ఇస్తోంది... ప్రధాని మోదీపై విషం కక్కే కాంగ్రెస్ ప్రభుత్వం 5 డీఏలు ఎందుకు పెండింగ్ లో పెట్టారు? మరో 3 నెలలైతే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. టీచర్ల, ఉద్యోగుల పెండింగ్ బిల్స్ మొత్తం రూ.8వేల కోట్లు. అట్లాగే రిటైర్డ్ మెంట్ బెన్ పిట్స్ బకాయిలు రూ.11 వేల కోట్లు. వీళ్లకు పైసలు ఇవ్వమంటే డబ్బుల్లేవని చెబుతున్న ప్రభుత్వం 18 శాతం కమీషన్ ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు బిల్స్ క్లియర్ చేస్తోంది. ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలివ్వడం లేదు. కేజీబీవీ టీచర్ల బాధలు వర్ణణాతీం. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారి యోగితారాణాకు నేనే ఫోన్ చేసిన. ఆ సమస్య పరిష్కారం కోసం క్రుషి చేస్తా. టీచర్లను, తపస్ నాయకులను కోరేదొక్కటే... సమస్యలపై పోరాడండి. తపస్ తల్చుకుంటే విద్యాశాఖను సమూలంగా ప్రక్షాళన కావాలి. టీచర్ల సమస్యలు పరిష్కారం కావాలే. ప్రభుత్వం ఉద్యోగం నుండి తీసేస్తదనే భయం మీకు వద్దు. మిమ్ముల్ని కాపాడుకునే బాధ్యత మాది. ఎందుకంటే విద్యా శాఖను అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి తుపాకీ రాజ్యం తేవాలని కాంగ్రెస్ భావిస్తోంది. మోదీ ప్రభుత్వం విద్యార్థులకు కలం అందించి మహానుభావులుగా తీర్చిదిద్దాలని చూస్తుంటే... కాంగ్రెస్ అందుకు భిన్నంగా పాఠ్యపుస్తకాల్లో అర్బన్ నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి తుపాకీ రాజ్యం కోసం కుట్రలు చేస్తుంటే సమాజానికి ఏ సందేశం పంపినట్లు? అసలు ఏ ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి అర్బన్ నక్సల్స్ ను విద్యా కమిషన్ లో నియమించారో సమాధానం చెప్పాలి. ఈ విధానాన్ని తపస్ కచ్చితంగా వ్యతిరేకించి ఉద్యమం ప్రారంభించాలి. ఎంతకాలం బతికామన్నది కాదు.. బతికి ఉన్నంత కాలం జీవితమంతా స్పూర్తిదాయకంగా ఉండేలా పోరాడాలి. హీరోలెక్క బతకాలే తప్ప జీరో కావొద్దు. 317 జీవోసహా టీచర్ల సమస్యలపై నిరంతరం పోరాడి జైలుకు పోయింది బీజేపీయే. ప్రజల కోసం కొట్లాడితే నాపై 109 కేసులు పెట్టారు. తపస్ నాయకులు కూడా టీచర్ల సమస్యలపై, ప్రజల కోసం పోరాడండి. ఉద్యోగం కోల్పోతే వాళ్లకే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం. ఎందుకంటే ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే తేలిపోయిందని అన్నారు.

## ఈసి విఫలమైన సంస్థ..

మొదటిపేజీ తరువాయి..

సంఘంపై నమ్మకాన్ని ఎంత త్వరగా పునరుద్ధరించగలిగితే, అంత త్వరగా ప్రజాస్వామ్యాన్ని కాపాడే అవకాశం ఉందన్నారు. ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలతో పాటు ఎన్నికల ప్రక్రియ కలుషితమైందని, అలాగే మరికొన్ని తీవ్రమైన సమస్యలు ఉన్నాయని ప్రతిపక్షాలకు సూచించారు.

## ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తేలికపాటి వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్ తదితర జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాగల రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతాయని వెల్లడించింది. మధ్య ఛత్తీస్గఢ్ నుండి అంతర్గత మహారాష్ట్ర వరకు కొనసాగిన ద్రోణి బలహీన పడింది.. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ రోజు గరిష్ఠంగా అదిలాబాద్ లో 38.8 కనిష్ఠంగా హైదరాబాద్ లో 33.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కాగా, నిన్న తెలంగాణ లోని ఆదిలాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్, లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొంది.ఇదిలా ఉంటే ఈ అకాల వర్షాలు అన్నదాతలకు కష్టాలను మిగిల్చాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ వర్షాల కారణంగా వందల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో వర్షం, ఈదురుగాలులకు మొక్కజొన్న పంట పాడైపోయింది. మామిడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం కరివేన గ్రామంలో వనగండ్ల వానతో వరి చేను దెబ్బతింది. చేతికొచ్చిన పంట పాడవడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు.అటు ఏపీలోనూ పలు జిల్లాలో అకాల వర్షం కారణంగా రైతులు పంట నష్టపోయారు. పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలంలో భారీగా అరటిపంటకు నష్టం వాటిల్లింది. 2 వేల ఎకరాల్లోని పంట దెబ్బతిందని రైతులు తెలిపారు. కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోనూ పంట నష్టం సంభవించింది.

## ఐపీఎస్ అధికారి మహంతికి హైకోర్టులో ఊరట

**ఏపీలో రిపోర్టు చేయాలంటూ కేంద్ర హెూంశాఖ ఉత్తర్వులు**
**క్యాట్‌లో విచారణ తేలేవరకు రిలీవ్ చేయవద్దన్న హైకోర్టు**

ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేయాలంటూ కేంద్ర హెూంశాఖ జారీ చేసిన ఉత్తర్వులపై ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి



తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. క్యాట్‌లో విచారణ తేలే వరకు తెలంగాణ నుంచి ఆయనను రిలీవ్ చేయవద్దని కోర్టు ఆదేశించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ని ఆశ్రయించారు. డీవోపీటీ, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ క్యాట్ విచారణను వాయిదా వేసింది. డీవోపీటీ ఉత్తర్వుల మేరకు మహంతి మార్చి 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది. మహంతి పిటిషన్‌ను త్వరగా విచారించాలని క్యాట్‌ను హైకోర్టు ఆదేశించింది.

## సీకెంట్ పైల్స్ వేయడంలో తీవ్ర లోపం

మొదటిపేజీ తరువాయి..

ఎల్ అండ్ టీ-పీఈఎస్ తమ అంతర్గత డాక్యుమెంట్‌నే అమలు చేయలేదు.నీటిపారుదల శాఖకు చెందిన ఫీల్డ్ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోయారు. ఫీల్డ్ ఇంజినీర్లకు సీకెంట్ పైల్స్ గురించి అవగాహన లేదు. దీని మీద ఉన్నతస్థాయి ఇంజినీర్లు పర్యవేక్షణ చేయలేదు.సీడీవో ఆమోదించిన డ్రాయింగులను అమలు చేయలేదు. లోపభూయిష్ఠ నిర్మాణం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సీకెంట్ పైల్స్ నిర్మాణంలో లోపం వల్ల రాఫ్ట్ కింద పైపింగ్ ఏర్పడి గుంతలు ఏర్పడ్డాయి. ఈ కారణంగానే అంతిమంగా ఏడో బ్లాక్ కుంగింది. బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ చర్యలు కూడా కారణమని విజిలెన్స్ తమ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లడానికి కారణమైందని భావిస్తున్నారు. 2021 డ్యాం సేఫ్టీ చట్టం, పీడీపీపీ చట్టం-1984, పీసీ యాక్టు-1988, ఐపీసీలోని 120(బీ), 336, 409, 418, 423, 426 ప్రకారం సంస్థపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఏడో బ్లాకు స్థానంలో కొత్తది నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని సూచించింది. క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు సిఫార్సు చేసిన 17 మంది ఇంజినీర్లపైనా ఈ చట్టాల ప్రకారమే చర్య తీసుకోవాలని సూచించింది. ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా ఇంజనీర్లు చేశారు. పని పూర్తికాకుండానే పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇవ్వడం, బ్యారేజీకి మరమ్మతులు చేయకున్నా పట్టించుకోకపోవడం ప్రభుత్వాన్ని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థ కలిసి ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా కుట్ర చేసినట్లు స్పష్టమవుతోంది. పరిపాలనా అనుమతి ఇచ్చిన దానికన్నా డీవియేషన్ అదనంగా పెరిగితే 15 శాతం వరకు ప్రభుత్వానికి సమాచారమిచ్చి చీఫ్ ఇంజినీరే సవరించిన సాంకేతిక అనుమతి ఇవ్వొచ్చు.



అయితే మొదటిసారి సవరించిన అంచనా ఆమోదం పొందకముందే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా చీఫ్ ఇంజినీర్ 15 శాతం డీవియేషన్‌కు ఆమోదం తెలిపారు. మొదట సవరించి ఇచ్చిన అంచనాలో ఉన్న కొన్ని పనులు చేయలేదు.అయితే అంచనాలో లేని పనులను చేసి బిల్లులు పొందారు. కొన్ని మంజూరు చేసిన క్వాంటిటీస్ కన్నా ఎక్కువ చేసి బిల్లులు తీసుకున్నారు. రూ.1,343.76 కోట్ల డీవియేషన్‌కు చీఫ్ ఇంజినీర్ ఆమోదం తెలిపారు. 2018 జూన్ 23న రూ.3,260 కోట్ల సవరించిన అంచనాకు ఆమోదం రాగా, అంతకుముందే 2018 జూన్ 14న రూ.1,343.76 కోట్ల డీవియేషన్‌ను చీఫ్ ఇంజినీర్ ఆమోదించారు. క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి 1,88,257 క్యూబిక్ మీటర్ల టెస్ట్ రిజిస్టర్లు లేవు. ఇందులో భారీగా అవకతవకలు జరిగాయి. కాఫర్‌డ్యాం నిర్మాణానికి అంచనా వ్యయం తొలుత రూ.12.95 కోట్లు ఉండగా, 2018 జూన్ 23న మొదట సవరించిన అంచనాలో రూ.11.64 కోట్లకు తగ్గింది. రెండోసారి సవరించిన అంచనాలో రూ.61.21 కోట్లకు చేరింది. కాఫర్‌డ్యాంకు సంబంధించిన వివరాలు ఎక్కడా నమోదు చేయలేదు. విజిలెన్స్ రికార్డులు సీజ్ చేసే సమయంలో ఎంబీ-23, పేజీ-11లో పొందుపరిచారు. తర్వాత రికార్డు చేసిన 46,851 క్యూబిక్ మీటర్ల పనిని రద్దు చేశారు.బ్యారేజీ ప్రారంభం జరిగిన తర్వాత కాఫర్‌డ్యాం వ్యయాన్ని భారీగా పెంచి సవరించిన రెండో అంచనాను ఆమోదించడం నిధులను దుర్వినియోగం చేయడం, కాంట్రాక్టర్‌కు అయాచిత ప్రయోజనం కలిగించడానికేనని స్పష్టం చేసింది. ఈ నివేదికలోని అంశాల ఆధారంగా, మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో జరిగిన లోపాలు, అక్రమాలకు కాంట్రాక్టు సంస్థ, ఇంజినీర్ల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది.

## నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

కోదాడ మార్చి 23 ( సాక్ష్యం)

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన యువ కెరటం భగత్ సింగ్ అని వారి ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం




జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక కోదాడ పట్టణం ఖమ్మం ఎక్స్ రోడ్ భగత్ సింగ్ సెంటర్లో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. సిపిఎం పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు. టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, నక్క గోపి, గొర్రె ముచ్చు మరి అన్న, మార్కెట్ యూనియన్ అధ్యక్షులు ఏడుకొండలు, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ, సామిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇటికాల శేషయ్య, గంటేల శ్రీను భూమా శ్రీను, వెంకటరత్నం, పాల్గొన్నారు.

## పీ.హెచ్.డీ రీసెర్చ్ స్కాలర్ గా షేక్ రసూల్ మియా ఎంపిక

కోదాడ మార్చి 23 (సాక్ష్యం)



కోదాడ పట్టణానికి చెందిన షేక్ రసూల్ మియా తమిళనాడు చెన్నై నందుగల డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిర్వహించిన ప్రవేశ పరీక్ష, ఓరల్ ప్రజంటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 4వ ర్యాంక్ సాధించి పీ.హెచ్.డీ సీటు సాధించారు. ఎంజీఆర్ యూనివర్సిటికి చెందిన డాక్టర్. ఎం.మహాలింగం, ప్రొఫెసర్%ండ% అడిషినల్ హెడ్ పర్యవేక్షణలో శారీరక దృఢత్వంపై మెడిసిన్ బాల్ శిక్షణ అధిక-తీవ్రత విరామ శిక్షణ యొక్క వివిక్త, మిశ్రమ ప్రభావాలు సంబంధించి పరిశోధన చేయనున్నట్లు తెలిపారు. కో-గైడ్ గా హైదరాబాద్ సింబయోసిస్ యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవిందస్వామి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రోత్సహించిన అన్నయ్య డాక్టర్ హస్సన్ జానికి, కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

కోదాడ మార్చ్ 23 (సాక్ష్యం)

పట్టణంలోని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ మాజీ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు నివాసంలో ఆదివారం పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈనెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవ ఘనంగా నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. రాష్ట్ర సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వర రావు. రాష్ట్ర కార్యదర్శి భయ్యా నారాయణ రాష్ట్ర వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి కోడె వాసు, కొల్లు నరసయ్య, గుండు నాగేశ్వరావు మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీనివాసరావు, సాతులూరు గురవయ్య, పిట్టల శోభన్ బాబు, పలక నాగేశ్వరావు. కొల్లు సత్యనారాయణ. కొత్త నరేష్ రెడ్డి సజ్జ రామ్మోహన్ రావు. ఏటుకూరు సురేష్..షేక్ బాబా షేక్ హబీబ్ కోదాడ రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సంపన్న వర్గాలు నిరుపేదలను ఆదుకోవాలి

### పాలమూరు రెడ్డి సేవా సమితి 23వ వార్షికోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,మార్చి22(సాక్ష్యం): పాలమూరు రెడ్డి సేవా సమితి 23వ వార్షికోత్సవాన్ని ఆదివారం రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ నందు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలమూరు రెడ్డి సేవా సమితి గత 23 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత నిరుపేదలకు విద్యా వైద్య వివాహాలకు ఆర్థిక సహాయం అందజేస్తూ, హైదరాబాదులోని రాజా బహదూర్ హాస్టల్స్ ను స్ఫూర్తిగా తీసుకొని జిల్లా కేంద్రంలో వసతి గృహాలు స్థాపించి ఎందరో విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ గా సేవాసమితి వెలుగొందుతున్నదని, సేవా సమితి చేసే ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే తాను ఇటీవల ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమానికి సమాజంలోని అన్నివర్గాల మహిళలకు చేయూతనందిస్తూ వారికి జీవనోపాధి కల్పించేందుకు ముందడుగు వేస్తున్నదని




తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు చక్కటి విద్య అందించి సమాజంలో వారిని ఒక బాధ్యతగల పౌరులుగా తయారు చేసి వారిని ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేయాలని కోరారు. ప్రతి కుటుంబం వైద్యానికి అవసరమైన మెడికల్ బీమా చేయించుకోవాలని, తద్వారా హాస్పిటల్ ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు. అలాగే తాను ప్రవేశపెట్టిన విద్యానిధికి సంపన్న వర్గాలు ఆర్థిక సహాయం అందజేసి విద్యా వ్యాప్తికి కృషి చేయాలని కోరారు. ఏ.పీ. మిథున్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి అనేది ఒక టైటిల్ కాదని ఒక గుణం అని, సమాజంలోని అట్టడుగు వర్గాలకు సహాయపడడమే రెడ్ల గుణమని తెలిపారు. కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని నిరుపేదలు స్వయం ఉపాధి కల్పించుకోవడానికి తగు వివరాలతో వచ్చిన యెడల వారికి రుణ సదుపాయం కల్పిస్తానని అలాగే రైతన్నలకు వ్యవసాయానికి అవసరమైన ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు రుణరూపేణ తక్షణమే అందజేస్తామని తెలిపారు. భక్తమల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ చైర్పర్సన్ సుమతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని రెడ్డి యువతీ యువకులు సకాలంలో వివాహం చేసుకొని కుటుంబ వ్యవస్థను కాపాడాలని,రెడ్లు ఆర్థికంగా ఎదిగి తమ పిల్లలకు మంచి విద్యను అందించి వారు జీవితంలో స్థిరపడే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం పాలమూరు రెడ్డి సేవా సమితి 23వ వార్షికోత్సవ సంచికను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి విచ్చేసిన అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి హాస్టల్ అధ్యక్షులు ఎం వెంకట రంగారెడ్డి , కాళోజీ నారాయణ్ రావు వైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి పి.వి. నందకుమార్ రెడ్డి, ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి,ప్రముఖ నిర్మాత కే బసిరెడ్డి, %హా=ఖీ% అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సలహాదార్లు మద్ది అనంత రెడ్డి, రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు జి.వెంకట్రాంరెడ్డి, ప్రచార కార్యదర్శి ఎన్.సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, జిల్లాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి నారాయణ రెడ్డి మందడి మెగా రెడ్డి వెంకట రాజారెడ్డి, సుదర్శన్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, వెంకట్ రెడ్డి , మహిళా విభాగం అధ్యక్షురాలు మల్లు సరస్వతి , స్వరూప ,శోభా, వరలక్ష్మి ,నర్మదా, శశికళ, హేమలత, అనిత,వనజ ,వంశీలత మరియు అధిక సంఖ్యలో రెడ్డి బంధువులు పాల్గొన్నారు

# నిగ్గు తేల్చాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఇందు కోసం మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులతో త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ నోట్ల కట్టలు దొరికాయన్న ఆరోపణలపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దాదాపు 25 పేజీల నివేదికను సుప్రీంకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నాకు సమర్పించారు. అందులో జస్టిస్ యశ్వంత్ వర్మ వివరణతో పాటు ఢిల్లీ పోలీసు కమిషనర్ అందించిన వివరాలు, ఫొటోలు, వీడియోలు ఉన్నాయి.
ఈ నివేదిక మొత్తాన్ని అనూహ్యంగా శనివారం రాత్రి సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఉంచింది. నివేదికలో అంతర్గత విచారణ ప్రక్రియ వివరాలూ ఉన్నాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రాసిన లేఖ కూడా ఉంది. ఢిల్లీ హైకోర్టు సీజే సమర్పించిన నివేదికలో సగం కాలిన నోట్ల కట్టల గురించి అధికారిక ప్రస్తావన కనిపించింది. దీనిపై అధికారిక సమాచారం ఉందన్న విషయం అందులో ఉంది. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ఈ అంశంపై మరింత లోతుగా విచారణ జరగాల్సి ఉందని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డికే ఉపాధ్యాయ అభిప్రాయపడ్డారు. మరోవైపు స్టోర్ రూంలో తానుగానీ, కుటుంబ సభ్యులు ఎటువంటి నగదును ఉంచలేదని సీజే జస్టిస్ ఉపాధ్యాయకు ఇచ్చిన వివరణలో జస్టిస్ యశ్వంత్ వర్మ పేర్కొన్నారు. తమకు చెందిన నగదు దొరికిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు.
తనను అప్రతిష్ఠ పాల్జేయడానికి చేసిన కుట్ర అని ఆరోపించారు. కుటుంబ సభ్యులు, తన సిబ్బందికి నగదును చూపించలేదన్నారు. స్టోర్ రూం నుంచి నగదును తొలగించామన్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో తాను ఢిల్లీలో లేనని భార్యతో కలిసి మధ్యప్రదేశ్ పర్యటనకు వెళ్లానని సీజే జస్టిస్ ఉపాధ్యాయకు ఇచ్చిన వివరణలో జస్టిస్ యశ్వంత్ వర్మ పేర్కొన్నారు. అటు ఈ వ్యవహారంపై విచారణ జరపాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు. ఇందుకోసం మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులతో త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పంజాబ్-హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్ నాగు, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి.ఎస్. సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతానికి జస్టిస్ యశ్వంత్ వర్మకు కేసుల విచారణ పరంగా ఎలాంటి బాధ్యతలూ అప్పగించవద్దని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.కె ఉపాధ్యాయను సీజేఐ ఆదేశించారు.



# ఎర్రగొండపాలెం ఉపాధి హామీలో "అవినీతి జలగలు" ..?

**అంతా మరుగుదొడ్లలో దోపిడి వలె ఉపాధిలోను మాయేనా..?**

**ఒకరికి బదులు వేరొకరు వెళ్లడం..?**

**మైనర్లు సైతం ఉపాధి హామీలో పాల్గొనడం..?**

**మేట్‌లు..'ఉపాధి'కి తూట్లు..?**

**పెద్ద పత్రికలే నన్ను ఏం పీకలేదు..?అలాంటిది చిన్న పత్రికలతో..?**

బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం అనేది వేతన ఉపాధి కార్యక్రమం,ఇది దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు జీవనోపాధి భద్రతను కల్పిస్తుంది.ప్రతి ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల పనిని కల్పిస్తూ నిరుద్యోగం నుండి ఉపశమనం ఇస్తుంది. ఇందులో పాల్గొనడానికి అందరు స్వచ్ఛందంగా ముందుకు వస్తారు.గ్రామాల్లోని పేద కూలీలకు ఇది వరంగా పరిగణించబడుతుంది.దీనిని 2005 ఆగష్టు 25 వ తేదిన ప్రారంభించింది.ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఈ ఉపాధి హామీలు అవినీతి జలగలు రాజ్యమేలుతున్నాయి.ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో గల మండల స్థాయి అధికారులు కొందరు సీనియర్ మెట్లు, మెట్లతో సత్సంబంధాలు కొనసాగించుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు.

### ఓ మండల స్థాయి అధికారి కహాని..!

ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గల ఓ మండల స్థాయి అధికారి విషయానికొస్తే నేనేం చేయలేదు సీనియర్ మెట్ల తప్పిదంతోనే ఇదంతా జరుగుతుంది అంటూ వారి పైన తోసేయడం గమనార్హం. అసలు మండల స్థాయి అధికారికి మాస్టర్ అథారిటీ ఉంటుంది.పనిచేసే గ్రూపు దగ్గరికి వెళ్లి మీరెంతమంది వస్తున్నారు మీ గ్రూపు ఏంటి సభ్యులు ఎంతమంది అని అడిగి,పని ఎంత జరిగిందనేది వారి పైనే బాధ్యత ఉంటుంది.అలాంటిది ఇన్ని నెలలుగా దొంగ హాజరులు ఎలా వచ్చాయి..? మండలంలో చాలామంది పేదలు సంవత్సరాలుగా పనిచేసిన కూడా డబ్బులు రావట్లేదు అని ఇప్పటికీ ఎంపీడీవో కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు.కానీ కొందరు పనికి పోకుండా డబ్బులు అకౌంట్లో



పడుతుండడంలో ఆంతర్యం ఏంటి అని..?పనిచేసిన డబ్బులు పడని కూలీలు ప్రశ్నిస్తున్నారు.అలాగే ఒకరికి బదులు వేరొకరు వెళ్లడం మైనర్లు సైతం ఉపాధి హామీలో పాల్గొనడం వంటివి జరిగాయి. ఈ సంఘటన పైన ఫిర్యాదు చేసిన స్పందించలేదు అన్న విమర్శలు కూడా వచ్చాయి.సీనియర్ మేటు,ఓ కిరణంతోనే ఈ అధికారి వ్యవహారాన్ని మొత్తాన్ని



చక్కదిద్దినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ మండల స్థాయి అధికారితో ఎవరైనా ఫోన్‌లో సంప్రదించినా కూడా ఫోన్ఎత్తకపోవడం మీకు ఏమైనా సమస్య ఉంటే ఆఫీసుకు వచ్చి మాత్రమే కలవాలి అని కానీ సమస్యల విషయానికొస్తే దానిలో ఎటువంటి పురోగతి ఉండదని రేపు చేద్దాం..? ఎల్లుండి చేద్దాం..? యం.పి.పి.స్పందించట్లేదు అంటూ దాటవేస్తాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కార్యదర్శి అలసత్వం ఎంత ఉన్న పై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఆ కార్యదర్శి పైన చర్యలు శూన్యం.

### మేట్‌లు..'ఉపాధి'కి తూట్లు..?

ఈ పథకం పెద్దలకు వరంగా మారింది. మేట్‌లు ఉపాధి పనులకు వెళ్ళకపోయినా దొంగ మస్తర్లు వేసి పని చేస్తున్నట్లు రూపొందిస్తున్నారని తెలుస్తోంది.

### కలెక్షన్ రాజకీయ మేట్ లు..?

నిబంధనలు ప్రకారం ఉపాధి కూలీలు అంతా కలసి ఒకరిని మేట్‌గా ఎంపిక చేసుకుంటారు. వారి ఆధ్వర్యంలో పనులు జరుగుతుంటాయి.తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాత మేట్‌ల ఎంపిక అధికార పార్టీ కనుసన్నల్లో జరుగుతోంది.గ్రామాల్లో కూలీలను విడగొట్టి తమ వర్గానికి చెందిన మేట్‌కే పెత్తనం ఇస్తున్నారు.మేట్లు,క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్) ప్రింటెడ్ పేపర్లో మస్తర్లు వేస్తారు.ఆ తరువాత సాంకేతిక సహాయకుడు పనికి సంబంధించి కొలతలు వేసి ఎం%-%బుక్ రికార్డు చేసి ఉన్నతా ధికారుల ఆమోద ముద్రతో బిల్లులు చెల్లిస్తారు.ఎర్రగొండపాలెంలో మేట్‌లు,ఫీల్డ్ అసిస్టెంట్లు కుమ్మక్కవుతున్నట్టు తెలుస్తోంది. ఒక్కో మేట్ గ్రూపులో తనతో కలిపి 20 మంది సభ్యులు ఉండాలి.కానీ 60 నుంచి 150 వరకూ ఉంటున్నారు.గ్రామంలో లేని వ్యక్తుల పేర్లతో హాజరు సృష్టించి రోజూ పనికి హాజరవుతున్నట్లు మస్తర్లు వేస్తున్నారు. మరికొన్ని చోట్ల ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు,దోర్నాల, పెద్దారవీడు, త్రిపురాంతకం మండలంలో పని చేయకపోయినా పనిచేస్తున్నారని మస్తర్లు వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి దీని పై దృష్టి పెడితే అసలైన కూలీలకు న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### మజ్జిగ,మంచినీరు ఇవ్వరు..?

ఉపాధి కూలీలు పనిచేసే ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి.మంచినీళ్ళతో పాటు మజ్జిగ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలి. ప్రాథమిక వైద్యానికి సంబంధించి మెడికల్ కిట్లను ఏర్పాటు చేయాలి.ఎక్కడా ఏర్పాట్లు లేవు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో కూడా వీటిని పట్టించుకోవడంలేదు.ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించకపోవడంతో వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

### గద్ద పత్రికలే నన్ను ఏం పీకలేదు..?అలాంటిది జొన్న పత్రికలతో..?

ఎర్రగొండపాలెంలో ఓ మండల స్థాయి అధికారి బరితెగింపు ఏ స్థాయిలో ఉందంటే..తాను పుల్లలచెరువు మండలంలో జరిగిన మరుగుదొడ్ల నిర్మాణాల అవకతవకల్లో పలు రహస్యాలు బయటికి రాకుండా కాసులు పారేస్తే..నా గురించి పెద్దోళ్లే..నన్ను వీరుడు సూర్యుడు అన్నారు..?అలాంటిది ఇలాంటి చిన్నోలతో ఏమవుతుంది..? అంటూ తన బినామీ కిరణంతో చరవానిలో మాట్లాడుతూ అడ్డంగా దొరికిపోవడం గమనర్హం.వీళ్లకు దమ్ము,ధైర్యం ఉంటే మండలంలో తన ఆధ్వర్యంలో నిర్వహించిన గోకులం షెడ్లు నిర్మాణాల అవకతవకల పై,మండల అభివృద్ధి బడ్జెట్ పై మరియు ఉపాధి హామీ వాటాల పై ఎన్నిసార్లైనా...రాసినప్పటికీ క్షేత్రస్థాయి అధికారులకు నాలుగు రాళ్లు పడేసేనా సరే..నేనేంటో చూపిస్తాను..? అంటూ ఈ అరముక్క లవంగం తల బిరుసుతనంతో మదమెక్కి కొట్టుకుంటుండడం పట్ల నిజమైన ఉపాధి కూలీలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ఆరముక్క లవంగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఉబ్బరోల్లో మెత్తగా దంచి వచ్చిన పొడిని గాల్లో కలపాలంటూ సామాజిక మేధావులు కోరుతున్నారు.

# డీలిమిటేషన్‌పై కాంగ్రెస్సే చట్టాలు చేసింది

మొదటిపేజీ తరువాయి..

ఇంకా చర్చనే జరగలేదని, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. దక్షిణాది ప్రజలకు అన్యాయం



జరుగుతోందని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. దక్షిణాది ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. తమిళనాడులో కుటుంబ, కుంభకోణ పాలన జరుగుతోందని ఆయన విమర్శించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.
తమిళనాడులో బీజేపీ మరింత బలపడుతోందని, కాంగ్రెస్ పాలిత మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు వస్తే బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి జరగాలని కేంద్ర ప్రభుత్వం కోరుకుంటోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదన్నారు. "తమిళనాడు సీఎం, తమిళనాడులోని కొన్ని పార్టీలు ఈరోజు చెన్నైలో సమావేశం నిర్వహించారు. అది కాంగ్రెస్ పార్టీ అయినా, డీఎంకె అయినా , బీఆర్ఎస్ అయినా, కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన పై ఇంకా ఏదైనా చర్చ నిర్వహించిందా? తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ 4.5ఏళ్లుగా పాలిస్తూ పూర్తిగా అవినీతిలో మునిగిపోయారు. రాబోయే ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు ఆయన్ను వ్యతిరేకిస్తున్నారు. దీనిని పక్కదారి పట్టించేందుకే బీజేపీని నిందించడం ద్వారా పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ పేరుతో ఆయన సమావేశం నిర్వహిస్తున్నారు . సమస్య డీలిమిటేషన్, మాతృభాష లేదా స్థానిక భాషనా? అని నేను ప్రజలను అడగాలనుకుంటున్నాను. బీజేపీ అన్ని ప్రాంతాలకు న్యాయం చేస్తుంది' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.తమిళనాడులో డీఎంకే, ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. రూ.700 కోట్ల లిక్కర్ స్కాంతో సహా పలు కుంభకోణాలు బయటపడడం ఆ వ్యతిరేకతను పెంచుతున్నాయన్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు జాతీయ విద్య విధానంలో త్రిభాషా సూత్రాన్ని చూపి, హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రకటన**

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! **నవాజ్ మీర్జా** గారు రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెం. 2607/2013, తేది: 13.05.2013, రిజిస్టర్డ్ కార్యాలయం అజంపురాలో రిజిస్టర్ అయిన పత్రం ద్వారా హైదరాబాద్ జిల్లా, ఓల్డ్ మలక్ పేట్ నందు గల వాహెద్ నగర్‌లోని, ఇంటి నెం. 16-9-409/ఎల్/39 (పాత ఇంటి నెం. 16-11-16/ఆర్/39), 80 చదరపు గజముల స్థలంలో ఆర్.సి.సి ఇల్లు వారికి సంక్రమించినది. కావున **శ్రీ నవాజ్ మీర్జా** తేది 21.02.2025తో 1. **శ్రీ జుమానా ఇమాదుద్దీన్** తో విక్రయ ఒప్పందం చేసుకొని ఉన్నారు మరియు వారు అట్టి ఇంటిని కొనుగోలు నిమిత్తం **Repco Home Finance Ltd.,** హబ్సిగూడ సంస్థలో కుదవ పెట్టి (హోమ్ లోన్) అప్పు పొందుటకు దరఖాస్తు చేసుకుని యున్నారు. కావున అట్టి అస్థిపై ఎవరికైన అభ్యంతరములు ఉన్నచో లేక కోర్ట్ తగాదాలు ఉన్నచో అట్టి వారు ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీసుకు వచ్చి లిఖిత పూర్వకముగా అభ్యంతరములు సకాలములో తెలుపగలరు. సకాలంలో అభ్యంతరములు రానిచో అట్టి ఆస్థిని **శ్రీ జుమానా ఇమాదుద్దీన్** గారికి **శ్రీ నవాజ్ మీర్జా** ద్వారా విక్రయించే దస్తావేజు ద్వారా సంక్రమించినది అని నమ్మి **Repco Home Finance Ltd.,** హబ్సిగూడ వారు వారి యొక్క నియమ నిబంధనలు ప్రకారం శ్రీ జుమానా ఇమాదుద్దీన్ గారి విక్రయ దస్తవేజు ద్వారా సంక్రమించే ఆస్తిని కుదువ పెట్టుకుని అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకొనగలరు.

**Repco Home Finance Ltd.,**
**హబ్సిగూడ** వారి అనుమతితో
**మేరెడ్డి నర్సింహ్మా రెడ్డి,**
(అడ్వకేట్)
ఇంటినెం. 11-13-194/1/4, ప్లాట్ నెం. 5, రోడ్ నెం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, రంగారెడ్డి జిల్లా-500035.
ఫోన్ నెం. 6301426732

**ప్రకటన**

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! **శ్రీ జెనిగే మల్లేష్** యొక్క AGPA ప్రతినిధి **శ్రీ ఎం. కమల** గారు రిజిస్టర్ registered Agreement of Sale cum GPA with Possession దస్తావేజు నెం. 6043/2022, తేది: 02.05.2022 ద్వారా రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, బాలపూర్ గ్రామంలోని, ప్లాట్ నెం. 27 పార్ట్ మరియు 28 పార్ట్ పై నిర్మించిన ఇంటి నెం. 7-110/27 పార్ట్ మరియు 28 పార్ట్ లో 150 చదరపు గజముల స్థలంలో ఆర్.సి.సి ఇల్లు వారికి సంక్రమించినది. కావున **శ్రీ జెనిగే మల్లేష్** యొక్క AGPA ప్రతినిధి **శ్రీ ఎం. కమల** తేది 13.01.2025 తో 1. శ్రీ గోపాల్ జేనా, 2. శ్రీమతి ఝురానా జేనా మరియు శ్రీ అభిషేక్ కుమార్ జేనా తో విక్రయ ఒప్పందం చేసుకొని ఉన్నారు మరియు వారు అట్టి ఇంటిని కొనుగోలు నిమిత్తం **Repco Home Finance Ltd.,** హబ్సిగూడ సంస్థలో కుదవ పెట్టి (హోమ్ లోన్) అప్పు పొందుటకు దరఖాస్తు చేసుకుని యున్నారు. కావున అట్టి అస్థిపై ఎవరికైన అభ్యంతరములు ఉన్నచో లేక కోర్ట్ తగాదాలు ఉన్నచో అట్టి వారు ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపు చట్టపరమైన దస్తావేజులతో మా ఆఫీసుకువచ్చి లిఖిత పూర్వకముగా అభ్యంతరములు సకాలములో తెలుపగలరు. సకాలంలో అభ్యంతరములు రానిచో అట్టి ఆస్థిని శ్రీ గోపాల్ జేనా, 2. శ్రీమతి. ఝురానా జేనా మరియు 3. శ్రీ అభిషేక్ కుమార్ జేనా గారికి శ్రీ జెనిగే మల్లేష్ యొక్క AGPA ప్రతినిధి శ్రీ ఎం. కమల ద్వారా విక్రయించే దస్తావేజు ద్వారా సంక్రమించినది అని నమ్మి **Repco Home Finance Ltd.,** హబ్సిగూడ వారు వారియొక్క నియమ నిబంధనలు ప్రకారం 1. శ్రీ గోపాల్ జే నా, 2. శ్రీమతి ఝురానా జేనా మరియు శ్రీ అభిషేక్ కుమార్ జేనా గారి విక్రయ దస్తవేజు ద్వారా సంక్రమించే ఆస్తిని కుదువ పెట్టుకుని అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకొనగలరు.

**Repco Home Finance Ltd.,**
**హబ్సిగూడ** వారి అనుమతితో
**మేరెడ్డి నర్సింహ్మా రెడ్డి,**
(అడ్వకేట్)
ఇంటినెం. 11-13-194/1/4, ప్లాట్ నెం. 5, రోడ్ నెం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, రంగారెడ్డి జిల్లా-500035.
ఫోన్ నెం. 6301426732

# భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

* నర్సంపేట కన్వీనర్ మహాదేవుని జగదీష్



నర్సంపేట మార్చి23( సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో అమర వీరుల స్థూపం వద్ద బీసీ సాధన సమితి నర్సంపేట కన్వీనర్ మహాదేవుని జగదీష్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు ఘనంగానిర్వహించారు.ముఖ్యఅతిథిగా హజరైన వరంగల్ జిల్లా బీసీ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి చింతకింది కుమార స్వామి మాట్లాడుతూ దేశంలోని ఉత్పత్తి ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసిన భగత్ సింగ్ దేశంలో కేవలం వాక్ స్వాతంత్రమే కాకుండా ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యం సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజుకూరు సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న ఎన్నికల్లో యువతకు బీసీ హక్కుల సాధన సమితి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల చట్టం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ చట్టాన్ని పార్లమెంటు తక్షణమే ఆమోదించాలని నరేంద్ర మోడీ బీజెపి ప్రభుత్వం బీసీల కోసం దేశవ్యాప్త కులగణన చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా బీసీలకు రావలసిన జనాభా నిష్పత్తి ప్రాకారం వాటాను పొందేందుకు బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. భవిష్యత్తు తరాల కోసం కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారపు మోహన్ , పంజాల రమేష్ , ఓర్స్ సాంబయ్య , అక్క పెల్లి రమేష్ , గిరగాని సాంబయ్య , వెంకన్న , రజిత , సునీత , అరుణ , శ్రీలత , స్వప్న , యాదగిరి , సందీప్ , యాకయ్య , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి



నర్సంపేట మార్చి 23( సాక్ష్యం న్యూస్): భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి అన్నారు. ఖానాపురం మండలం ధర్మరావుపేటలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కమ్యూనిటీ హాల్ భవనాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందుగా భగత్ సింగ్ 94 వ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామంలో గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగామాజీ ఎమ్మెల్యే పెద్ధి మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు యువత కు స్ఫూర్తి ప్రధాత భగత్ సింగ్ స్ఫూర్తితో ధర్మ రావు పేటలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్ యూత్ క్లబ్ అభివృద్ధికి ఐక్యతకు నిదర్శనంగా పనిచేస్తుందని కొనియాడారు. భగత్ సింగ్ యూత్ క్లబ్ వారు ఐక్యమత్యంతో కలిసి గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషి నన్ను ఎంతగానో ఆకర్షించిందన్నారు . నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు వీరి అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ 2020 సంవత్సరం లో మంజూరు చేయడం జరిగిందన్నారు. 131 మంది సభ్యులతో క్రమశిక్షణతో ఐక్యతతో ను అభివృద్ధి చేస్తున్న వీరికి ధాన్యం కొనుగోలు కేంద్రం కేంద్రాన్ని కూడా ఇవ్వడం జరిగిందన్నారు. గత 4 సంవత్సరాలుగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించి ఆర్థికంగా నిలబడినందుకు నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆధునికమైన శాస్త్రీయ వ్యవసాయ విధానాలతో పాటు మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి , రైతులు సమైక్యంగా అభివృద్ధి చెందాలని స్ఫూర్తితో నర్సంపేట నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబడడం మనకు ఎంతో గర్వకారణం అని అన్నారు. జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఎఫ్ పిఓ లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు నాబార్డ్ నుండి నిధులను తీసుకు వచ్చి ఫామ్ మేకనైజేషన్ ,సీడ్స్ ప్లాంటును అందివ్వడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వాలు ఆశించిన మేరకు సహకారం అందించకపోవడంతో కొన్ని సంఘాలు నిర్వీర్యమైనవన్నారు. భవిష్యత్తులో వీటిని బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం భగత్ సింగ్ యూత్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో భగత్ సింగ్ యూత్ క్లబ్ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, యూత్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ రైతు పరపతి సంఘం సమావేశం



నర్సంపేట మార్చి 23 (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రంగాపురం గ్రామంలో శ్రీ హనుమాన్ రైతు పరపతి , మార్కెటింగ్ సహాయ సహకార పొదుపు సంఘం 11వ వార్షిక సమావేశం మీరాల సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా గతంలో నిర్వహించిన లావాదేవీలను లాభ నష్టాలను సభ్యులకు వివరించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాలకు ఎక్కువ ధాన్యం విక్రయించిన పదిమంది రైతులను సన్మానించారు. అనంతరం రెండు సంవత్సరాల కాలపరిమితి మేరకు సంఘం కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తక్కలపల్లి బాబురావు ,ఉపాధ్యక్షులు బందారపు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మాచర్ల నరేష్ ,సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ , కోశాధికారి ప్రొద్దుటూరి వాసుదేవ్ కార్యవర్గ సభ్యులు కంకల వెంకన్న తక్కలపల్లి సంపత్ రావు చిట్టబోయిన ప్రవీణ్ కూరెల్లి శరభయ్య లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి సిపిఎం బృందం వినతి



జనగాం జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ జనగామ పట్టణంలోని ఇందిరమ్మ బాణాపురం కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు లో అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని భువనగిరి పార్లమెంటు మెంబర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదగిరి గుట్టకు పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి సిపిఎం జిల్లా బృందం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలోని నేషనల్ హైవే 163 నంబర్ హైదరాబాద్ రోడ్డు నుండి హన్మకొండ రోడ్డును దుద్దేడ రోడ్డును లింక్ చేస్తూ నిర్మిస్తున్న నేషనల్ హైవే 365/ బి బైపాస్ రోడ్డు బానాపురం వద్ద నుండి రైల్వే ట్రాక్ నుండి వస్తున్న బ్రిడ్జి నిర్మాణం అండర పాస్ బ్రిడ్జిని నిర్మించకుండా దారి మళ్లించడం వల్ల జనగామ పట్టణం లోని రెండు, మూడు విడుదల ఇందిరమ్మ కాలనీ ఎసి రెడ్డి నగర్ 2 బి హెచ్ కే కాలనీ మూడో విడత ఇందిరమ్మ కాలనీ ఎల్లంల సిద్దేంకి చౌదర్ పల్లి పెద్దరామ్ చర్ల శ్రీనివాసపురం పోచన్నపేట కొలనుపాక ఈ గ్రామాల ప్రజలు వివిధ అవసరాల కోసం నిత్యవసరాల కోసం చదువు వైద్యం మార్కెట్ ఇతర అవసరాల కోసం వచ్చి పోయేవారికి అండర పాస్ బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు వృద్ధులు విద్యార్థులు పిల్లలు రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు నేషనల్ హైవే అథారిటీ దృష్టికి తీసుకువెళ్లి నిర్వాణ డిజైన్ లో మార్పులు చేయించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని వారు ఎంపీ ని కోరారు. ఈ సందర్భంగా ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించి మాట్లాడుతూ మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని అనుసరించి నేషనల్ హైవే అథారిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ సిపిఎం నాయకులు పోతుకోనూరి కనక చారి యాదగిరిగుట్ట సిపిఎం మండల కార్యదర్శి పోశెట్టి లు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు మార్గదర్శకం

సిపిఎం ఆధ్వర్యంలో నేడు భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమం

జనగాం జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలం లో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున భగత్ సింగ్,రాజ్ గురు సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి కార్యక్రమం జరిగింది సిపిఎం నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ ఈ దేశం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ అని అన్నారు 24 సంవత్సరాల వయసులోనే తన తోటి విప్లవకారులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో ఉరితాడును ముద్దాడిన విప్లవకారుడని అన్నారు ఈ దేశంలో బ్రిటిష్ పరిపాలన హంతమై సమ సమాజం రావాలని మార్క్సిస్టు దృక్పథంతో ఆలోచన చేసిన మహనీయుడని కొనియాడారు నేడు ఈ దేశ పాలకులు, భగత్ సింగ్ ఆలోచనలకు తూట్లుపోడుస్తూ ప్రజల మధ్య కుల మతాల పేరుతో కొట్లాటలు సృష్టించి మనువాద సిద్ధాంతంతో పరిపాలన కొనసాగిస్తు ఆనాడు బ్రిటిష్ రాజులకు తొత్తులుగా వ్యవహరించిన వారిని దేశభక్తులుగా చిత్రీకరిస్తున్నారని ఎంతోమంది జాతీయ వాదులకు మత రంగు పులుముతున్నారని అన్నారు నేటి యువత చరిత్రను వాస్తవిక పరిస్థితులను అధ్యయనం చేయాలని భగత్ సింగ్ త్యాగం యువతకు మార్గదర్శకం కావాలని ఆయన కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం చైతన్యవంతులై పోరాటం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తౌడెంగల ఐలయ్య మంద మహేందర్ జిఎంపిఎస్ మండల కార్యదర్శి మ్యాదరవైన కర్ణాకర్ మంద మహేష్ టి నరేష్ టి హరీష్ జీడి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కల్పించాలి

* వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు
* దామర గ్రామానికి ధర్మసాగర్ నుండి నీళ్ళు అందించడానికి పైప్ లైన్ కోసం తక్షణమే 20 లక్షల రూపాయలు మంజూరు
* నియోజకవర్గంలో పారదర్శంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరగాలి
* హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూ డు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వే సవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాం టి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్య లు తీసుకోవాలని సిద్దిపేట,కరీంనగర్, హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్ట ర్ లు,జిల్లా, మండల స్థాయి అధికారు లు,పంచాయతీ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్య లు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూ చించారు.సమస్య నా దృష్టికి తీసుకు రాకుండా అధికారులు సమస్య పరి ష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బం దులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు.గ్రామాల్లో తాత్కాలిక బావులు ,బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపా యం కల్పించాలని ఆదేశించారు.ని యోజకవర్గంలోని వివిధ మండలాల్లో నీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉ న్నాయని మంచి నీటి సమస్యలు కా కుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నా ఆరా తీశారు.గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడిం గ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తా మని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు.ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటి కి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే 20 లక్షలు మంజూరు చేశారు. ఆర్ డబ్ల్యూ ఏస్ సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్య పై పిర్యాదు చేయాలన్నా రు.నవాబ్ పేట లో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మం జూరు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు ,జిల్లా అధికారులు ,ఏ ఈ,డిఇ,ఈఈ,ఎస్ ఇ లందరూ సమ న్వయం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశిం చారు.ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు రావాలన్నారు.ఇళ్లు లేని పేదలకు మొ దటి ప్రాధాన్యత కల్పించాలని ఇందు లో రాజకీయ ప్రభావం ఉండదన్నారు. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా వారికి సహకరించాలని సూచించారు.ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ట్లు తెలిపారు. లబ్దిదారులకు కచ్చితం గా సన్న బియ్యం పంపిణీ చేయాల ని,దొడ్డు బియ్యం కలపడం,ఇప్పటికే ఉన్న దొడ్డు బియ్యం ఇవ్వడం లాంటివి చేయవద్దని సూచించారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రా సెస్ వేగంగా పూర్తి చేయాలని సూచిం చారు.హుస్నాబాద్ నియోజకవర్గం ఉన్న మూడు జిల్లాల పరిధిలో రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు మీ సేవ, ప్రజా పాలన ద్వారా గ్రామ సభల్లో వ చ్చిన అప్లికేషన్ లలో అర్హుల ఎంపిక పూర్తి చేయగానే రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రై తులకు ఇబ్బందులు లేకుండా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.అధి కారులు సమన్వయం చేసుకొని కొను గోలు ప్రక్రియ జరగాలి.అధిక తూకం చేస్తే చర్యలు ఉంటాయి.ప్రతి కొను గోలు కేంద్రం వద్ద వాటర్,లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవ కాశాలు మెరుగుపర్చడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికా సం గ్రామ స్థాయి వరకు వెళ్ళలిం ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యా యి.దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉప యోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు.నియోజకవ ర్గంలో ఉన్న ఈజీఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణ మాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు.ఒక హు స్నాబాద్ నియోజకవర్గంలోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిం దన్నారు.సమీక్ష సమావేశంలో కరీంన గర్ ,సిద్దిపేట ,హనుమకొండ,మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు,మండల అధికారులు,హుస్నాబాద్ అన్ని గ్రా మాల పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి




* టీయూఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చీమ శ్రీనివాస్
* ఉద్యమకారుల చైతన్య యాత్రకు ఘనస్వాగతం

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టీయూఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమకారుల చైతన్య యాత్ర ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నేతృత్వంలో సాగుతున్న ఈ బస్సు యాత్రకు సిద్దిపేట జిల్లా ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రంగదాంపల్లి చౌరస్తా వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కావాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకొని, వేలాది మంది ఉద్యమకారులు జైలు నిర్బంధాలు, అక్రమ కేసులకు గురై తన విలువైన జీవితాలను రాష్ట్రం కోసం త్యాగం చేశారని గుర్తు చేశారు. డిగ్రీలు, పీజీలు పీహెచ్డీలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక ఎలాంటి ఉపాధి లేక కార్మికులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెట్టిన మేనిఫెస్టో ప్రకారం ప్రతీ తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల స్థలాన్ని ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, నెలకు రూ. 25వేల పెన్షన్ ఇవ్వాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉచిత బస్సు, వైద్య సౌకర్యాలు కల్పించి ఉద్యమకారులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. జూన్ 2వ తేదీలోపు ఉద్యమకారుల హామీలు అమలు చేయక పోతే మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నన్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 21న హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల క్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పెంటం స్వామి, అందె అశోక్, మాదాసు శ్రీనివాస్, అయిలేని సంజీవ రెడ్డి, చిరంశెట్టి శ్రీనివాస్, ఎండి అంకుషా వలీ, దాసంగారి వంశీధర్, ఏలూరు స్వాతి, దుబ్బాక శ్యాంసుందర్, చిలుక మహేష్, సయ్యద్ జహీర్, ఆస ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మత యుద్ధోన్మాదాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్ధాం

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట మార్చి23(సాక్ష్యం న్యూస్ ) :స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్య పరిరక్షణకై వినాశనకర దోపిడి మతోన్మాద యుద్ధోన్మాద విధానాల పాలనను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో బైరబోయిన నరసయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం పెచ్చరిల్లిపోతూ పాలస్తీనా ఇజ్రాయిల్ లాటిన్ అమెరికా లాంటి తదితర దేశాలలో యుద్ధాలను రెచ్చగొడుతూ వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటుందన్నారు. ట్రంపు చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెను ప్రమాదంగా మారిందని అలాంటి అమెరికా ట్రంపు చర్యలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అని అన్నారు. ఒకే దేశం ఒకే అంటూ జమిలి ఎన్నికల విధానానికి తెరలేపి నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నియంతృత్వంగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు మోడీ ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం దారిద్ర్యం ఆకలి చావులు విపరీతంగా పెరిగి విద్యా వైద్యం కనీస వసతులు తగ్గిపోతున్నాయని ఇందుకు మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలే కారణమన్నారు. ప్రజల్లో వ్యతిరేకత రాకుండా మతం భాష ప్రాంతం లను ముందు పెట్టి రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆశాజనకమైన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించడమే ఏకైక ప్రత్యామ్నాయమని పిలుపునిచ్చారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి :

విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లా 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ఎంసిపిఐ(యు) అధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన భగత్ సింగ్ రాజ్ గురు దేవ్ జీవితాలు నేటి యువతకు ఎంతో ఆదర్శమని వారి అడుగుజాడల్లో ప్రమాదంలో ఉన్న దేశ సమైక్యత సమగ్రతను లౌకికత్వాన్ని కాపాడడానికి నడుం బిగించాలని పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఎండి ఆరిఫ్ చొప్పరి పద్మ పోలేపాక రాజు జన్ను విజయ కొర్ర బుచ్చయ్య రాజేందర్ అజయ్ సరోజన తదితరులు పాల్గొన్నారు

# యువ నేతాజీ ఫౌండేషన్ అద్వర్యంలో రక్తదానం శిబిరం



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :స్వతంత్ర సమర యోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ లో మెగా రక్తనా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ‘ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్ ‘ సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు మాట్లాడుతూ బ్లడ్ క్యాంపు ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కొత్తకొండ అరుణ్ కుమార్, బొట్టు కమలాకర్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 35 మంది రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నము. ఈ కార్యక్రమంలో వరంగల్ నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, యం.జి.యం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆశాదేవి, బ్లడ్ బ్యాంక్ మోటివేటర్ మహేష్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్ , సుమ , రమేష్ , శ్రీతిన్, రాకేష్ , రాజు , శ్రీకాంత్ , సందీప్ , సుమన్ , రవి కుమార్ , కేతన్ , నవీన్ కుమార్ , విజేందర్ , హరి కృష్ణ , సురేష్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మండల భూపాల్ , బ్లడ్ బ్యాంక్ సిబ్బంది , రక్తదాతలు పాల్గోన్నారు.

## ఆలయాల జోలికొస్తే ఊరుకోం ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలి



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :పెద్దగుండవెల్లి ,అప్పనపల్లి ,తిమ్మాపూర్, మీరాపూర్,తొర్నల,పద్మనాంపల్లి, కొండాపూర్,ధర్మారం హబ్సిపూర్,దుం పలపల్లి మరియు వివిధ గ్రామాల నుం డి భక్తులు వారి యొక్క కోరికలు తీర్చు కోవడం కోసం ఈ మల్లన్న గుట్టకు వ చ్చి వారి యొక్క మొక్కలు తీర్చుకుం టారు.ఈ మల్లన్న గుట్ట 100 సంవత్స రాలకు పైబడిగా నెలకొల్వ బడి విరాజిల్లుతుంది.ఈ యొక్క మల్లన్న గుట్ట శిథిలావ్యవస్థకు చేరుకుంది.ఈ ఆల యాన్ని పరిరక్షించుకోవాలని మల్లన్న గుట్ట ఆలయ పరిరక్షణ సమితి సభ్యు లు పేర్కొన్నారు.ఆలయాలను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి భక్తుని పైన ఉందని ,అన్ని గ్రామాల ప్రజలు ఈ ఆలయ పునర్నిర్మాణానికి పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆలయానికి ఎలాంటి ఇబ్బంది కలిగిన ఊరుకోమని అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని ఈ ఆలయ అభివృద్ధి కోసం భక్తులు ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.దాతలు ఎవరున్నా ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు సంబంధించిన ఆలయ పరిరక్షణ సమితి బాధ్యులు నక్కల బుచ్చిరెడ్డి, కొండి రాజిరెడ్డి,గూడ రాజిరెడ్డి,ఏర్వ కిషన్,అప్పనపల్లి మాజీ సర్పంచ్ పోషంద్రి,చిర్రా తిరుపతి,చిన్ని దిలీప్, బాయికాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నగరి ప్రితం జన్మదిన వేడుకలు

చిన్నకోడూరు/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ : చిన్నకోడూరు మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఎస్సి సెల్ నాయకులు జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,ఎస్సి సెల్ నాయకులు నముండ్ల వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ పాల్గొని మండల కార్యకర్తలు, నాయకుల మధ్య కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కరుణ కటాక్షలు మా నాయకుడు నగరి ప్రితం పై ఉండాలని పది కాలల పాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మ వారిని మనస్ఫూర్తిగా కోరుకు న్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్ర లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా మాదిగ కులాల అభివృద్ధి కై ఎస్సి వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి సీఎం రేవంత్ రెడ్డీ కి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరం,వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్య క్షులు ఉడుత ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల మాజి వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తి ని గణేష్, నాయకులు కొమ్ము రాజు, శ్రీకాంత్,కర్రే మధు,గుడిమల్ల మల్లేశం, కొమ్ము చిన్న రాజు,నాగరాజు తదిత రులు పాల్గొన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

* ప్రారంభిచిన సీఐ ఎం అబ్బయ్య

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున బస్టాండ్ వద్ద ప్రజల దాహార్తిని తీర్చడానికి సీఐ అబ్బయ్య చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సమస్యలను తీరుస్తూ మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్న వాస్విక్ చైర్మన్ వైస్ చైర్మన్ లను ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల రమేష్ రెడ్డి,నూకల నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, మహేష్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మైదానంలో ఆర్టిస్టులు బౌలింగ్ బ్యాటింగ్ తో యాక్షన్ చూపిస్తున్నారు

తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ కరీంనగర్



కరీంనగర్ జిల్లా : తెలుగు షార్ట్ పిల్మ్ ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో 2వ రోజు జరుగుతున్న క్రికెట్ పోటీలలో ఉత్సాహంగా నటీనటులు పాల్గొన్నారు.ఈరోజు నిర్మాత గన్నవరం సుదర్శన్ టాస్ వేసి ఆటను ప్రారంబిస్తూ నిత్యం షూటింగ్ లో బిజీ ఉండి ఈరోజు బ్యాటింగ్ బౌలింగ్ లో ద్వారా యాక్షన్ చూపిస్తున్నారని మాట్లాడారు.అధ్యక్షులు బదుకోలు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కళాకారుల ఐక్యత కోసమే ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని మాట్లాడారు ప్రధాన కార్యదర్శి రోషిని రజాక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాకారుల సంతోషం కోసమే ఇలాగే క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని మాట్లాడారు కోశాధికారి నిమ్మల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ తాదూరి మధూకర్,సిరి నరేష్,సునీత జవ్వాజీ,మధు శ్రీరామోజు, వెంకటేశ్వర్ రావు ,విశ్వజ్ఞ, సొల్లు అజయ్ వర్మ,మడుపు శ్రీనివాస్,సంజీవ్, సురేష్, ముజ్జు, సాయి,తూము పద్మ,కీర్తి మంజుల,మిలినియం శ్రీనివాస్, వెంకటస్వామి,శివ గద్దల కొండ,చౌదరి, మిమిక్రీ మహేశ్, అజయ్,ప్రసాద్ పెరుమండ్ల తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



అల్వాల్ మార్చి 23 (సాక్ష్యం న్యూస్) మల్కాజిగిరి నియోజకవర్గం అల్వాల్ డివిజన్ పరిధిలోని హరిజన బస్తి, ఓల్ అల్వాల్, శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ముందు అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, ఇండియాన్ రెడ్ క్రాస్ సోసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితం మెడికల్ క్యాంపుకు మంచి స్పందన లభించింది. డాక్టర్స్ దాదాపు 50 మంది ప్రజలకు బిపి, షుగర్, ఇతర ఆరోగ్య సమస్యలను పరిరక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగింది.. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యకిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాంపును ప్రారంభించారు. డాక్టర్ల కు, ఇతర సిబ్బందికి, బస్తీ వాసులు ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సౌందరేశ్వరావు, రాజసింహ రెడ్డి హనుమంత్ రెడ్డి, బిక్షపతి, పెద్ది రమేశ్, బ్రహ్మ చారి, నాగేశ్వరరావు, పెద్దన్న, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

హుజురాబాద్ సాక్ష్యంన్యూస్: హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శుల పదవులకు ఎన్నికల ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ కళ్యాణ మండపంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సంఘంలో 245 మంది సభ్యుల గాను 175 మంది ఎన్నికల్లో పాల్గొన్నారు. అధ్యక్ష పదవికి చెన్నూరు సురేష్ కుమార్ మరియుఎలాబక కృష్ణకుమార్ పోటీ పడగా చెన్నూరు సురేష్ కుమార్ 103, రాజ్ కుమార్ కి 67 చెల్లుబాటు కాకుండా ఐదు ఓట్లు నమోదు అయ్యాయి.ప్రధాన కార్యదర్శి పదవికి అనురాగ్ రోహిత్ దామెర మరియు చిట్టెంపల్లి వినోద్ ఉపేందర్రావు పోటీ పడగా అనురాగ రోహిత్ దామరగి 117 చిట్టంపల్లి ఉపేందర్ కు 53 రాగ ఐదు ఓట్లు చెలబాటు కాకుండా పోయాయి దీంతో అధ్యక్షులుగా చెన్నూరు సురేష్ కుమార్ అనురాగ రోహిత్ దామెర్లను ఎన్నిక అయినట్లుగా ఎన్నికల అధికారులు తెలిపారు. అలాగే కోశాధికారిగా భాగవతుల శ్రీకాంత్ శర్మ ఉపాధ్యక్షుడు నందకిషోర్ చార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఎర్రం శ్రీనివాస్ ఎలగందుల సాగర్ నెల్లి లక్ష్మీ పతి మరియు జయపాల్ రెడ్డి లు తెలిపారు.గెలుపొందిన వారికీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు నూతన ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు మిగతా సభ్యులకు బ్రాహ్మణ గాయత్రి బ్రాహ్మణ సంఘం నాయకులు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:జనగామ జిల్లాలోని, బచ్చన్నపేట మండలంలోని, కొన్నే గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో, తెలంగాణ రైతాంగ సాయుద పోరాట యోదుడు,అమరుడు జనగామ జిల్లా ముద్దుబిడ్డ,దొడ్డి కొమురయ్య కురుమ గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి విచ్చేస్తున్న,అతిరద మహారథులకు,కురుమ కుల బాంధవులకు,గౌరవ పెద్దలకుస్వాగతం స్వాగతం తేదీ 2332025 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు కొన్నే గ్రామ కురుమ సంఘం భవనం ప్రారంభోత్సవం.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులుఎగ్గే మల్లేశం సంఘం. రాష్ట్ర అధ్యక్షులు (ఎమ్మెల్సీ)పళ్ళ రాజేశ్వర్ రెడ్డి జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే.సేవెల్లి సంపత్. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుకంచ రాములు. జనగామ జిల్లా అధ్యక్షులు జయ మల్లేష్ జాయ మల్లేష్. మరియు ఆలేటి రాజు. సేవెల్లి మధుసూదన్. విజయ సిద్ధి లింగం. బేజాటి బీరప్ప. గొరిగే నరసింహులు. బేజంటి సిద్ధులు. జూకంటి కిష్టయ్య. జనగామ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు గ్రామ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఘనంగా నివాళులు అర్పించిన హిందూ సంఘాలు



జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్: జనగామ పట్టణంలో ఆదివారం రోజున సంజయ్ నగర్ చమాన్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఘనంగా 94వ వర్ధంతి సందర్భంగా పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వహక్కు రమేష్ జి జనగామ జిల్లా కార్యనిర్వహక్ నరేందర్ జి జనగామ పట్టణ భగత్ సింగ్ యూత్ నాయకుడు చిక్కుడు నాగేష్ జనగామ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్. స్టేషన్ఘన్పూర్ జనగామ నరేందర్ జి నాయకులు భగత్ సింగ్ ,రాజ్ గురు, సుక్ దేవ్ , స్వతంత్రం కోసం భారతదేశ భక్తి ఉరికొయ్యాలని ముద్దాడారు. అని పలువురు మాట్లాడి ఘనంగా పూలదండ పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి

ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.



వేములపల్లి మార్చి23 సాక్ష్యం:భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ పిలుపునిచ్చారు.ఆదివారం స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ షహీద్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని అన్నారు.భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం నూనూగు మీసాల వయసులో ఉరికంబాన్ని ముద్దాడారని తెలిపారు.దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ లు తమ జీవితాలను తునప్రాయంగా త్యాగం చేశారని తెలిపారు.కానీ నేటి యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా భగత్ సింగ్ కోరుకున్నటువంటి స్వేచ్ఛ సమానత్వం విద్యా ఉపాధి కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు.విథ్యార్థి,యువజన వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల హాస్టల్ సమస్యలు డైట్ మెస్ చార్జీలు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు యువతకు యూత్ డిక్లరేషన్ అమలు చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రములో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడాన్ని వారు అభినందించారు.

## హనుమాన్ స్వాముల అన్నదానానికి అధ్యం పోసింది సిద్దిపేట

ఆధ్యాత్మిక,ధార్మిక ధాత్రుత్వానికి నెలవు సిద్దిపేట...
రామ రాజ్ రావి చెట్టు హనుమాన్ దేవాలయ ట్రస్ట్ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ..



సిద్దిపేట సాక్ష్యం న్యూస్: సిద్దిపేట ఆధ్యాత్మిక, అన్నదాన కార్యక్ర మాలకు నెలవని మాజీ మంత్రి ఎమ్మె ల్యే హరీష్ రావు అన్నా రు. సిద్దిపేట లో రామ రాజు రావి చెట్టు హనుమాన్ దే వాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు అన్న దాన కార్యక్రమం గొప్ప కార్యక్రమం హనుమాన్ స్వాములకు అన్నదానం కు అధ్యం సిద్దిపేట అని,సిద్దిపేట లో ఏ కార్యక్రమం తలపెట్టిన విజయం వరిస్తుందని అందుకు నిదర్శనం అమర్ నాథ్ సేవా సమితి ఆధ్వర్యంలో అమర్ నాథ్ లో దక్షిణ భారత్ దేశంలో నెఫస్ట్ లంగర్ ఏర్పాటు చేసుకున్నామని, అయోధ్య లో కూడా అన్నదానం కార్య క్రమం పెట్టె గొప్ప అవకాశం సిద్దిపేట లు దక్కిందన్నారు.ఆధ్యాత్మిక దార్మిక దాతృత్వానికి పెట్టింది పేరు మన సిద్దిపేట అని హనుమాన్ స్వాము లకు అన్నదాన కార్యక్రమం సిద్దిపేట లో ని ర్వహిస్తే నేడు రాష్ట్రం అంతట చేస్తు న్నారని అన్నదానం కె భవనం ఏర్పా టు చేసిన గొప్ప ఘనత మన సిద్దిపేట కు దక్కిందన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు హరీష్ రావు ని సత్కరించా రు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



ఎంపీ డా. కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ జక్రియా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా, కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి గారు, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్ ఖాన్ , పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు , శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి షహీద్ భగత్ సింగ్..!

* సిద్దిపేటలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి నివాళి



సిద్దిపేట సాక్ష్యంన్యూస్: రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, స్వతంత్రకాంక్షతో ఢిల్లీ నగర పురవీధుల్లో ఎర్రకాగితా లను ఎదజల్లుతూ ఇంక్విలాబ్ వర్ధిల్లా లి అనే నినాదాలతో దిక్కులుపిక్కటి ల్లేలా గర్జిస్తూ,దేశ స్వాతంత్ర్యం పార్లమెంట్ లో పొగబాంబులను విసిరి, 23ఏండ్ల వయస్సులోనే చిరునవ్వుతో ఉరికొయ్యలపై ఉయ్యాలలూగిన విప్లవ యువ కిశోరాలు షహీద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ లని, వారి స్ఫూర్తి, పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని డీటీఎఫ్, పీడీఎస్.యూ సంఘాల నాయకులు అన్నారు.భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ జి.సత్తయ్య, పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వి.శ్రీకాంత్ ,డిటీఎఫ్ జిల్లా బాధ్యులు భాకి చంద్రబాను మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం,అణిచివేత,దోపిడి, దౌర్జన్యాలకు,సామ్రాజ్యానికి వ్యతిరే కంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్,రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయిలో చేగువేరా, క్యాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదులపై పోరాడి అమరులయ్యారని, అదే కోవలో భారత ఉపఖండంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయ బడినారని, భగత్ సింగ్ తన సహచరు లు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం,సోషలిజం కోసం పోరా డుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తిని స్తుందని వారు అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం కుహనా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్య క్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్య లకు వ్యతిరేకంగా,భగత్ సింగ్ స్ఫూ ర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తిని,పోరాట చైతన్యాన్ని నేటి యువత అందిపు చ్చుకోవాలని అన్నారు.యువత ప్రశ్నించకుండా వారి మెదళ్లపై సామ్రాజ్యా వాద విష సంస్కృతి, మద్యం, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుపదార్థాలను బలవంతంగా రుద్దారని అన్నారు. ఈ ప్రమాదం నుండి యువత బయటకు రావాలని అన్నారు, దేశంలో అన్నివర్గాల ప్రజలకు విద్య,వైద్యం,ఉపాది కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు.ఈ సమా వేశంలో పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీనివాస్, పీడీఎస్.యు జిల్లా అధ్యక్షులు దేవులపల్లి రమేష్, పిడీఎం జిల్లా కన్వీనర్ కొమ్ము దుర్గారాములు,పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షు కోటని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన



ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి

సాక్ష్యం న్యూస్ మార్చి 23 దంతాలపల్లి ప్రతినిధి ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక పాఠశాల అవరణలొ శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జీ శివ,రంగలు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని, వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 110 మందిని పరీక్షించగా 35 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందినదని వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు. ఈకార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు శ్రీవర్ష, ప్రగతి సేవా సమితి నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుష్మిత, దంతాలపల్లి మండల ఇంచార్జీ నెమ్మతి వెంకన్న, సిబ్బంది నెమ్మతి ఉమేష్,సోమశేఖర్, శ్యామల, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది జెరూష్, అంకితరెడ్డి, హరిప్రిత్ కౌర్, మన్ప్రిత్ కౌర్, మండల నలుమూలల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీమాధవనేని రఘునందన్ రావు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వోదెల మాణిక్ రావు మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన సంవత్సర కాలంలో పటాన్ చెరువు వరకు మెట్రో రైలునవోదయ పాఠశాల సాధించారని తెలిపారు జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, సుధాకర్ మాట్లాడుతూ తిరుపతి వెళ్ళినప్పుడు ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫారసు లేఖలు తీసుకోనటువంటి టిటిడి దేవస్థానం రఘునందన్ రావు చొరవతో తెలంగాణ నాయకుల సిఫారసు లేఖలను పరిగణంలోకి తీసుకుంటామని తెలియజేయడం జరిగిందని అలాగే తన జన్మదినోత్సవం సందర్భంగా 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉచితంగా అంబులెన్స్ లను అందజేయడం జరుగుతుందని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది జిల్లా నాయకులు అంబదాస్ వీర కృష్ణారెడ్డి పట్టణ నాయకులు గొర్లిల్ల శివ లింగం ఉషన్న శ్రీశైలం విజయ్,తదితరులు పాల్గొన్నారు.



## ఇజిజి కార్ట్స్ పథకం వలన నిరుద్యోగ యువతకు ఉపాధి

ఎర్రబెల్లి ప్రదీప్ రావు ,జోనల్ చైర్మన్, ఎన్ఇసిసి వరంగల్, జోన్ బిజెపీ కాంటెస్టెడ్ ఎమ్ ఎల్ ఏ బ్యూరో చీఫ్ వరంగల్ మార్చ్ 23 నెక్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి అనురాధ దేశాయ్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయినా ఇజిజి కార్ట్స్ పథకం వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని ఎర్రబెల్లి ప్రదీప్ రావు ,జోనల్ చైర్మన్,ఎన్ఇసిసి వరంగల్, జోన్ బిజె పీ కాంటెస్టెడ్ ఎమ్ ఎల్ ఏ అన్నారు నేడు ఏరుపాటు చేసిన కార్య క్ర మంలో పాల్గొని లబ్దిదారులకు పంపిణి చేశారు.తేది 23.03.2025, ఆదివారం, ఉదయం 10.00 గంటలకు, ఎర్రబెల్లి ప్రదీప్ రావు ,జోనల్ చైర్మన్,ఎన్ఇసిసి వరంగల్, జోన్ గారి నివాసం నందు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షతన ఇజిజి కార్ట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది లబ్ధిదారులకు ఇజిజి కార్ట్స్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి అనురాధ దేశం డ్రీమ్ ప్రాజెక్ట్ అయినా ఇజిజి కార్ట్స్ పథకం వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ కోడిగుడ్ల వినియోగం పెంచడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ,పౌల్ట్రీ రైతులు రామారావు ,రాంప్రసాద్ రామచంద్ర రావు శ్రీనివాస్ రెడ్డి , ఎన్ఇసిసి హైదరాబాద్ విజయ్ కుమార్ , రాజీవ్ , ఎన్ఇసిసి వరంగల్ జోన్ మార్కెట్ సర్వేవర్ వినయ్ పటేల్ బీ జే పీ లీడర్ గైనేని రాజాన్ ఇతర కోళ్ల రైతులు ఉన్నారు.



## తెలంగాణ ఐకెపి, వి ఓ ఏ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23 సాక్ష్యం న్యూస్; తెలంగాణ భవన్ బంజారా హిల్స్ లో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిరాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎల్.రూప్ సింగ్,రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టూరి తిరుపతి ,కోశాధికారి ఎర్పుల నర్సింహులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మోహినొద్దీన్ సలహా దారు , గట్టికొప్పుల మచ్చేందర్ ఉపాధ్యక్షులు పోలుదాసరి రమేష్ , కన్నం శారద కార్యదర్శులు గా బొమ్మారపు అనురాధ, మేడారం రాజ్య లక్ష్మి , మంజుల, ఆర్గనైసింగ్ కార్యదర్శి గా కోటకొండ కృష్ణ ని ఎన్నుకోవడం జరిగింది., ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఎల్ .రూప్ సింగ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ వీరిలో ఆర్థిక అభివృద్ధి సాధించడంలో వివో ఏ లు గొప్ప పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు పేదరిక నిర్మూలన కు ప్రభుత్వం కు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు వారికి రావలసిన రెండు నెలల పెండింగ్ వేతనాలు మూడు సంవత్సరాలనుండి స్త్రీనిధి ఇన్సెంటివ్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా మరిపెడ మండల కమిటీ తరపున శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మరిపెడ మండల వివో మండల అధ్యక్షులు రాంపల్లి వెంకన్న గౌడ్ ,కొండూరు వెంకన్న, పచ్చిపాల మౌనిక, వనం పద్మ, జెర్పుల శాంతి ,సువర్ణ గీతాదేవి, కరుణామయుడు, ఆలేటి ఉపేందర్, మండలంలోని వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

## దంపతుల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి



సాక్ష్యం న్యూస్, శివంపేట. శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్ దంపతుల సిల్వర్ జూ బ్లీ వేడుకకుముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం రమణ గౌడ్ దంపతులకు 25వ సంవత్సర పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి పూలబుకే ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరి యు పబ్బమహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23 సాక్ష్యం న్యూస్; బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి.కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి. జాగ్రత్త. ఐసీసీ నిర్వహించే మ్యాచులు క్రికెట్ ఆట అయితే ఈ ఐపీఎల్ అనేది తిమింగలాలు నిర్వహించే ఒక ఫక్తు వ్యాపారం.చిన్న చిన్న చేపలను అమాంతం మింగేస్తాయి జాగ్రత్త.పెద్దలకు సూచన: ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాక మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే వెంటనే తగిన చర్యలు తీసుకోండి. లేదంటే డబ్బులు, ప్రాణాలు రెండు పోయే అవకాశం ఉంది.మీ కష్టార్జితాన్ని, కన్న బిడ్డలను ఈ దోపిడీ దొంగల బారిన పడనివ్వకండి.ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి. ఎవరైనా ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు.

## పసి హృదయానికి జన హృదయుని ఆర్థిక భరోసా...

8ఏళ్ల చిన్నారి గుండె ఆపరేషన్ చి కిత్స కు 2లక్షల ఎల్ ఓసి అందజేసి న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ..

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :సిద్దిపేట పట్టణం లింగారెడ్డి పల్లి గ్రామా నికి చెందిన కోతులు ఆడే నిరుపేద కు టుంబం రమేష్ లత ల కూతురు గుం డె సమస్య రాగ గుండె ఆపరేషన్ చే యాలనీ వైద్యులు సూచించారు.ఆప రేషన్ కు చాలా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పగా ఆర్థిక స్థోమత లేని నిరుపేద కుటుంబం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ని కలసి మా బిడ్డ ఆరోగ్యానికి అండగ నిలవాలని కోరారు.ఇందుకు హరీష్ రావు నిమ్స్ ఆసుపత్రి లో మాట్లాడి ఎల్ ఓసి కి అప్లై చేయాలని చెప్పారు.ఈ మేరకు సీఎం సహాయ నిది ఎల్ ఓసి 2 లక్షల రూపా యలు మంజూరు అయింది.మంజూ రు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అంద జేశారు.పసి హృదయనికి జన హృద యుడు ఆర్థిక భరోసా నీచ్చాడని కు టుంబ సభ్యులు,పార్టీ శ్రేణులు హరీష్ రావు కి ధన్యవాదములు తెలిపారు.



# ఘనంగా "సీఎం పెళ్లాం" సినిమా ప్రమోషనల్ సాంగ్ లాంచ్ ఈవెంట్

ఇంద్రజ, అజయ్ , జయసుధ , సుమన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీఎం పెళ్లాం". ఈ చిత్రాన్ని ఆర్.కే సినిమాస్ బ్యానర్ పై బొల్లా రామకృష్ణ నిర్మిస్తున్నారు. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో "సీఎం పెళ్లాం" సినిమా ప్రమోషనల్ సాంగ్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బొల్లా రామకృష్ణ మాట్లాడుతూ – రాజకీయ నేపథ్యంతో సాగే మంచి సందేశాత్మక చిత్రమిది. దర్శకుడు గడ్డం రమణా రెడ్డి నాకు మిత్రులు. ఆయన ఇంట్రెస్టింగ్ స్టోరీ ఒకటి ఉంది అంటే విని ఇంప్రెస్ అయ్యాను. ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చాను. సీఎంగా అజయ్, ఆయన భార్య పాత్రలో ఇంద్రజ నటన ఆకట్టుకుంటుంది. ఈ రోజు మా మూవీ ప్రమోషనల్ సాంగ్ రిలీజ్ చేశాం. హైదరాబాద్ నగరం గురించి చేసిన ఈ పాట మీ అందరికీ నచ్చుతుంది. త్వరలోనే మా సీఎం పెళ్లాం సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. అన్నారు.



నటుడు అజయ్ మాట్లాడుతూ – ఈ సాంగ్ చూశాక చాలా ఎమోషనల్ అయ్యాను. సీఎం పెళ్లాం చిత్రంలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది.

నేను సీఎంగా నటిస్తే , నా భార్య పాత్రలో ఇంద్రజ చేశారు. ఇంద్రజ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. నేను సీఎంగా చేసినా సినిమా మొత్తం ఇంద్రజ గారే ఉంటారు. నటీనటులు ఎలా సమయపాలన పాటించాలో ఇంద్రజ గారిని చూసి నేర్చుకున్నాను. మా డైరెక్టర్ గడ్డం రమణా రెడ్డి గారు మూవీని పర్ఫెక్ట్ ప్లాన్ తో రూపొందించారు. ఈ సినిమాతో ఆయనకు మంచి పేరొస్తుంది. సీఎం పెళ్లాం సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుందని చెప్పగలను. అన్నారు.

నటి ఇంద్రజ మాట్లాడుతూ – సీఎం పెళ్లాం సినిమా ఒక మంచి సోషల్ కాన్సెప్ట్ తో వస్తోంది. సీఎం పెళ్లాం బయటకు వస్తే ఎలా ఉంటుంది అనేది ఈసినిమాలో మా డైరెక్టర్ గారు చక్కగా చూపించారు. ఎంటర్ టైన్ మెంట్ ఇస్తూనే ఆలోచింపజేసే చిత్రమిది. ఈ చిత్రంలోని సీన్స్ కు మీరంతా కనెక్ట్ అవుతారు. మీ రియల్ లైఫ్ లో చూసినవి, విన్నవి, జరిగిన ఇన్సిడెంట్స్ మా సీఎం పెళ్లాం మూవీలో చూస్తారు. మాదొక చిన్న సినిమా. ఇటీవల కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ ను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ఆ నమ్మకంతోనే ఈ సినిమాను మీ ముందుకు త్వరలో తీసుకొస్తున్నాం. సీఎం పెళ్లాం చిత్రానికి విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

దర్శకుడు గడ్డం రమణా రెడ్డి మాట్లాడుతూ – మా సీఎం పెళ్లాం సినిమా ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ రోజు రిలీజ్ చేసిన సాంగ్ హైదరాబాద్ నగరం నేపథ్యంగా రూపొందించాం. మన నగరం ఎలా ఉంది అని ఈ పాటలో చూపించాం. నేను అమెరికాలో ఉంటాను. కుండపోత వర్షం పడినా చుక్క నీరు నగరంలో నిలవదు. ఇక్కడ వర్షం వస్తే అంతే. నేను ఎవరినీ విమర్శించడం లేదు. నగరం బాగుండాలనే తపనతో చెబుతున్నా. ఒకే ఒక్కడు చిత్రంలో వన్ డే సీఎంను చూశాం. మా మూవీలో సీఎం పెళ్లాం బయటకు వస్తే ఎలా ఉంటుందో చూపిస్తున్నాం. సామాజిక నేపథ్యమున్న చిత్రమిది. మంచి మెసేజ్ ఉంటుంది. ఎంటర్ టైన్ మెంట్ ఉంటుంది. ఈ సినిమా ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుంది. త్వరలోనే మా మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం. అన్నారు.

# సంబరాల యేటిగట్టు నుంచి శ్రీకాంత్ ఫస్ట్ లుక్ రిలీజ్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టు (SYG) తో తన కెరీర్‌ను న్యూ హిట్స్ కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ లో సాయి దుర్గ తేజ్ నెవెర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్నారు. బ్లాక్‌బస్టర్ హనుమాన్‌తో భారీ విజయం సాధించిన తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ చిత్రంలో వెర్సటైల్ యాక్టర్ శ్రీకాంత్ ఇంపార్టెంట్ రోల్ పోషిస్తున్నారు. ఈ రోజు శ్రీకాంత్ బర్త్ డే. ఈ సందర్భంగా విషెష్ అందిస్తూ మేకర్స్ శ్రీకాంత్ ని బ్రిటిషు పాత్రలో పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. రగ్గడ్ హెయిర్, గడ్డంతో బ్లాక్ కోట్ ధరించి ఫెరోషియస్ గా కనిపించిన శ్రీకాంత్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన కార్నేజ్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సంబరాల యేటిగట్టు చుట్టూ ఉన్న బజ్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళింది. సంబరాల యేటిగట్టు షూటింగ్ శరవేగంగా సాగుతోంది. భారీ బడ్జెట్‌తో సంబరాల యేటిగట్టు సాయి దుర్గ తేజ్‌కు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌లో అద్భుతమైన టెక్నికల్ టీం పని చేస్తోంది. వెట్రి పళనిసామి సినిమాటోగ్రఫీ, బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, నవీన్ విజయ కృష్ణ ఎడిటింగ్, గాంధీ నడికుడికర్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది.



# 'గోదారికే సోగ్గాన్నే' విడుదల

విష్ణు మంచు ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలోని అవా మ్యూజిక్ బ్యానర్‌పై శివ బాలాజీ, మధుమిత సంయుక్తంగా నటించిన జానపద గీతం 'గోదారికే సోగ్గాన్నే'. రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ పాటను విడుదల చేశారు. ఈ గీతం విడుదల సందర్భంగా శనివారం నాడు శివ బాలాజీ, మధుమిత మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో శివ బాలాజీ మాట్లాడుతూ .. 'ఈ పాటలో కంటెంట్ 8 నిమిషాలు ఉంటుంది. పాటలోనే కథ మొత్తం చెప్పాలి. ఈ కాన్సెప్ట్‌కి మ్యూజికల్ నెరేషన్ అని పేరు పెట్టాను. ముందుగా మేం నటిస్తామని అనుకోలేదు. ఈ కాన్సెప్ట్ నా వద్దకు వచ్చింది. ఆ తరువాత మధుమిత ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. మేం ఇద్దరం సింగిల్ టేక్‌లో చేశాం. సెట్స్ మీద చాలా ఇంప్రోవైజ్ చేశాం. ఏ షాట్‌కి కూడా కష్టపడలేదు. ఈ పాటకు రెండు క్లైమాక్స్ ప్లాన్ చేశాం. పాట అద్భుతంగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.మధుమిత మాట్లాడుతూ .. 'సోషల్ మీడియాలోని ఇన్ ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను మరింతగా బయటకు తీసుకు రావాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్స్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో నా వద్దకు ఈ పాట వచ్చింది. కాన్సెప్ట్ నాకు చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. జంటగా మమ్మల్ని అందరూ ప్రేమిస్తుంటారు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఇలా పాటతో జంటగా అందరి ముందుకు రాబోతున్నాం. ఇందులో మాట్లాడిన గోదారి యాస కూడా అద్భుతంగా అనిపిస్తుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ పాట ఉంటుంది' అని అన్నారు.



అవా ఎంటర్టైన్మెంట్ సీఈఓ చిదంబరం మాట్లాడుతూ .. 'మంచు మోహన్ బాబు గారు, విష్ణు గారు యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే క్రమంలో అవా మ్యూజిక్‌ను ప్రారంభించారు. మున్ముందు మరింత కంటెంట్ మా నుంచి రాబోతోంది. మాకు ఇంతలా సపోర్ట్ చేసిన విష్ణు గారికి థాంక్స్. మా పాటలో నటించిన శివ బాలాజీ గారికి, మధుమిత గారికి థాంక్స్' అని అన్నారు. బుక్ మై షో వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ పాలడుగు ప్రతినిధి మాట్లాడుతూ .. ''గోదారికే సోగ్గాన్నే' పాట అద్భుతంగా వచ్చింది. ఇందులోని యాస గానీ, విజువల్స్ గానీ, నటించిన శివ బాలాజీ గారు, మధుమిత గారు గానీ అద్భుతం అని చెప్పొచ్చు. ఈ పాట అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.

# "కింగ్ డమ్" సాంగ్ షూట్ కోసం శ్రీలంకకు విజయ్

హీరో విజయ్ దేవరకొండ తన కొత్త సినిమా "కింగ్ డమ్" సాంగ్ షూట్ కోసం శ్రీలంక వెళ్తున్నారు. ఈ సినిమాలోని ఓ లవ్ సాంగ్ ను ఈ షెడ్యూల్ లో చిత్రీకరించనున్నారు. వారం రోజుల పాటు ఈ షెడ్యూల్ జరుగనుంది. లవ్ సాంగ్స్ చేయడంలో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ స్పెషాలిటీ అందరికీ తెలిసిందే. "కింగ్ డమ్" లవ్ సాంగ్స్ కు కూడా ఆయన బ్లాక్ బస్టర్ ట్యూన్స్ రెడీ చేశారు. శ్రీలంక వెళ్తున్న విజయ్ ఎయిర్ పోర్ట్ పిక్స్ వైరల్ అవుతున్నాయి. రౌడీ ట్రెండీ సమ్మర్ వేర్ లో స్టైల్ ఐకాన్ గా కనిపిస్తున్నారు విజయ్.

రీసెంట్ గా రిలీజ్ చేసిన "కింగ్ డమ్" టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఏఐతో వీడియోతో రిలీజ్ చేసిన టీజర్ ఒరిజినల్ సౌండ్ ట్రాక్ (OST)కు కూడా భారీ స్పందన వచ్చింది. "కింగ్ డమ్" చిత్రాన్ని యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి రూపొందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. "కింగ్ డమ్" సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



# యాంకర్ అంజలి ఆవిష్కరించిన "లోపలికి రా చెప్తా" టీజర్

### తొలిసారి మహిళా యాంకర్ చేతుల మీదుగా టీజర్ ఆవిష్కరణ

కొన్ని సినిమాలు ఏ మాత్రం హడావుడి లేకుండా స్టార్ట్ అయ్యి షూటింగ్ పూర్తయిన తరవాత , పబ్లిసిటీ కొచ్చేసరికి వినూత్న ఒరవడి సృష్టిస్తూ ప్రేక్షకుల్లో అటెన్షన్ క్రియేట్ చేసే సినిమాలు కొన్నే ఉంటాయి. ఆ కోవలోకి చెందిన సినిమానే "లోపలికి రా చెప్తా". పబ్లిసిటీ పరంగా నూతన ఒరవడి సృష్టిస్తున్న కాన్సెప్ట్ బెసిడ్ మూవీ "లోపలికి రా చెప్తా". మాస్ బంక్ మూవీస్ పతాకంపై కొండా వెంకట రాజేంద్ర, మనిషా జష్నాని, సుస్మిత అనాలా, సాంచిరాయ్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీ గణేష్ మరియు వెంకట రాజేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న హర్రర్ బేస్డ్ కామెడీ ఎంటర్ టైనర్ "లోపలికి రా చెప్తా". అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రటీజర్ ను ప్రముఖ యాంకర్ అంజలి నేడు ఆవిష్కరించారు. తొలి సారి ఓ ఫిమేల్ యాంకర్ టీజర్ ఆవిష్కరించడం విశేషం.

ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ"లోపలికి వస్తే చెప్తా సాంప్రదాయబద్ధమైన టీజర్ ను నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. ఇది భార్యాభర్తలు కలసి చూడవలసిన సినిమా. ఈ సినిమా యూత్ తో పాటు సకుటుంబ సమేతంగా చూసే విధంగా ఉంటుందని మీకు మాటిస్తున్నాను అని అన్నారు. చిత్ర దర్శకుడు వెంకట రాజేంద్ర మాట్లాడుతూ" మంచి మనసుతో సీనియర్ జర్నలిస్టు అంజలి గారు మా టీజర్ ను రిలీజ్ చేయడం సంతోషంగా ఉందని చెప్తూ,అన్ని వర్గాల ఆడియెన్స్ కు నచ్చేలా తమ "లోపలికి రా చెప్తా" సినిమా ఉంటుందని, త్వరలో మంచి డేట్ చూసి గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ప్లాన్ చేస్తున్నామని, సినిమాను ఏప్రిల్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని తెలిపారు.



# ఈ నెల 26న "సంతాన ప్రాప్తిరస్తు" లిరికల్ సాంగ్ రిలీజ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ బిగిన్ చేశారు. ఈ నెల 26వ తేదీన ఫస్ట్ సింగిల్ 'నాలో ఏదో..' రిలీజ్ చేయబోతున్నారు. సునీల్ కశ్యప్ బ్యూటిఫుల్ కంపోజిషన్ లో హీరో హీరోయిన్స్ విక్రాంత్, చాందినీ చౌదరి మధ్య వచ్చే రొమాంటిక్ సాంగ్ గా 'నాలో ఏదో..' పాటను చిత్రీకరించారు. ఈ పాటకు శ్రీజో లిరిక్స్ అందించారు. సింగర్స్ దినకర్ కల్వల, అదితి భావరాజు పాడారు. ఇటీవల డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేసిన "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ సాంగ్స్ మీద కూడా మ్యూజిక్ లవర్స్ లో మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756